17
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

వైఎస్ఆర్ కడప / అన్నమయ్య

11 ఆదివారం ఆగస్టు 2024 పేజీలు 08


# జల వనరులను కాపాడుకోవడం మన అందరి బాధ్యత..!!

## కలెక్టర్ శివశంకర్ లోతేటి, ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ తోకలిసి బ్రహ్మంసాగర్ కు నీటి విడుదల



మైదుకూరు, మేజర్‌న్యూస్ : జిల్లాలో అందుబా టులో ఉన్న జల వనరులను కాపాడుకోవాల్సిన బాధ్య త ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి పేర్కొన్నారు. తెలుగుగంగ ఎస్‌ఆర్-1 నుండి ఎస్ ఆర్ -2కుకృష్ణా జలాలు విడుదల చేయడంతో త్రాగు, సాగు నీటికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చేయ డం జరిగిందని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి, మైదుకూరు ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ సంయుక్తంగా పేర్కొన్నారు. శనివారం మైదుకూరు నియోజకవర్గం దువ్వూరు మండలం చల్లబసాయపల్లి గ్రామ సమీ పంలోని తెలుగుగంగా ఉప జలాశయం-1 నుండి ఉప జలాశయం-2కు జలహారతి ఇచ్చి నీటిని విడు దల చేసే కార్యక్రమాన్ని మైదుకూరు ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ తోకలిసి జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి ప్రారం భించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి మాట్లాడుతూ.... తెలుగు గంగా ప్రాజెక్టు భాగంగా ఉన్న సబ్ రిజర్వాయర్ -1కు శ్రీశైలం నుండి వెలుగోడుకు, వెలుగోడు నుండి ఇక్కడికి నీరు రావడం జరిగిందని.. ఈ శుభసందర్భంగా.. జిల్లాకు చేరిన కృష్ణా జలాలకు జల హారతి ఇచ్చి స్వాగతం పలకడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పిన విధంగా.. ప్రకృతి నుండి మనకు అందే ఏ వనరులైనా.. దైవ ప్రసాదం లాంటివని.. ఆ వనరులను పూజించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా రాయలసీమ జిల్లాల్లో వైఎస్ఆర్ జిల్లాకు నీటి అవసరం ఎంతో ముఖ్యమని అటువంటి నీటి వనరు మనకు పుష్కలంగా కృష్ణానది బేస్ లో అందుబాటులో ఉందన్నారు. అధిక వర్షాల వల్ల శ్రీశైలం జలాశయంలో పూర్తిస్థాయిలో నీరు నిండటం వలన అక్కడి నుండి వెలుగోడు ప్రాజెక్టు ద్వారా.. తెలుగు గంగ ప్రాజెక్టు సబ్ రిజర్వాయర్-2కు.. చివరగా బ్రహ్మం సాగర్ రిజర్వాయర్ కు నీటిని నిల్వ చేయడం జరుగుతుందన్నారు. ఈ నీటి ప్రవాహం 60 రోజుల్లో పూర్తవుతుందని.. దీనివల్ల సుమారు 96 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందనుందన్నారు. మైదుకూరు శాసన సభ్యులు పుట్ట సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ... కృష్ణా జలాల రాకతో ఈ ప్రాంతం సస్య శ్యామలం అవుతుందని అన్నారు. ఎస్సార్ -2 నుంచి బ్రహ్మ సాగర్ 60 రోజులో కృష్ణాజలాలు పూర్తిస్థాయిలో చేరుకుంటాయని తెలిపారు. రైతులకు మేలు చేయడమే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి మైదుకూరు ఎంపిడిఓ, మున్సిపల్ కార్యాలయాలను పరిశీలించారు. ఎమ్మార్వో కార్యాలయం పట్టణానికి దూరంగా ఉందనే విషయాన్ని.. జిల్లా కలెక్టర్ దృష్టికి పలువురు తీసుకువచ్చారు. ఎంపీడివో కార్యాలయ ఆవరణలోనే ఎమ్మార్వో కార్యాలయాన్ని కూడా ఏర్పాటు చేసేందుకు అక్కడి అనుకూలతలను పరిశీలించాలని.. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ సీఈ మల్లికార్జున రెడ్డి, ఎస్.ఈ. వెంకట్రామిరెడ్డి, మైదుకూరు, దువ్వూరు రెవెన్యూ, మండల అభివృద్ధి అధికారులు తదితరులు పాల్గొన్నారు




## అధిష్టానం మనసులో ఏముంది?

## అధిష్టానం వద్దకు వెళుతున్న కార్యకర్తలకు ఇస్తున్న సందేశం ఏమిటి

## రాజంపేట సస్పెన్స్‌కు తెరదించనున్నారా

అన్నమయ్య జిల్లాబ్యూరో, మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లాలో ఎక్కడా లేని రాజకీయం నడుస్తున్న రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గంలో తెలుగుదేశం పరిస్థితి నీ చక్కదిద్దే సమయం ఆసన్నమైనట్లు కనిపిస్తుంది. పోయిన ఎన్నికల్లో రాష్ట్రమంతా కూటమి సునామి సృష్టించినా రాజంపేటలో మాత్రం టిడిపి బొక్క బోర్లా పడింది. మరి తప్పు ఎవరిదో ఎందుకు ఓటమి ఎదురైందో తెలుసుకునే పరిస్థితుల్లో ఇక్కడ నాయకులు లేరు. కానీ రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జ్ నేనంటే నేనంటే బ్యానర్లు కట్టుకొని, సమావేశాలలో ప్రకటించుకుంటూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుండడంతో ప్రస్తుతం రాజంపేట టిడిపిలో ఇంచార్జ్ గోల ఎక్కువైంది. ఇది ఎంతలా తయారైందంటే ప్రతి మండలంలోని టిడిపిలో గ్రూపులు తయారయ్యేలా. రోజు రోజుకు దిగజారుతున్న రాజంపేట టిడిపి అసెంబ్లీ వ్యవహారం ఒక కొలిక్కి తీసుకొచ్చేందుకు అధిష్టానం సిద్ధమైనట్లు కనిపిస్తుంది. వివాదాలు పెంచకుండా అన్ని వర్గాలను, నాయకులను కలుపుకొని పోతూ చాకచక్యంగా వ్యవహరిస్తూ పార్టీని ముందుకు నడిపించే నాయకుడు వైపే మొగ్గు చూపేలా అధిష్టానం ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. గత ఎన్నికలలో రాజంపేట ఓటమి అంచనా వేసుకొని ఈసారి మాత్రం రాజంపేట రథసారథి పై మాత్రం సుదీర్ఘంగా ఆలోచించి నిర్ణయం తీసుకునే అవకాశం మెండుగా ఉందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. మరి అధిష్టానం మనసులో ఇప్పటికే ఒక నాయకుని పేరు ఖరారైన సమయం కోసం వేచి చూస్తున్నట్లు సమాచారం.

### అతనే సరైనోడా,,

రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇన్చార్జిగా అతనే సరైనోడు అంటూ అధిష్టానం కూడా ఒక నిర్ణయానికి వచ్చినట్లు అధిష్టానంతో కలిసి వచ్చిన కొందరు నాయకులు చెబుతున్న మాట. అధిష్టానానికి కలవడానికి వెళితే పలాన నాయకుడు తో కలిసి పని చేయాలని, పార్టీని బలోపేతం చేయాలని, రాబోయే రోజుల్లో రాజంపేటలో టిడిపి జెండా ఎగరవేయాలని అధిష్టానమే సూచనలు ఇస్తున్నారని తెలియడంతో మరి ఆ నాయకునితో కలిసి పని చేసేందుకు పలువురు మండల నాయకులు కూడా మొగ్గుచూపుతున్నారు. మరి పార్టీని ఎటువంటి ఇబ్బందులు లేకుండా రాజంపేట 2లో

# అవుకు రిజర్వాయర్ నుంచి గండికోట ప్రాజెక్టుకు నీరు విడుదల



జమ్మలమడుగు మేజర్ న్యూస్ : అవుకు రిజర్వాయర్ నుంచి గండికోట ప్రాజెక్ట్ కు జమ్మలమడుగు ఎమ్మెల్యే చదివిరాళ్ల ఆదినారాయణ రెడ్డి జమ్మలమడుగు టిడిపి ఇన్చార్జి భూపేష్ సుబ్బ రామిరెడ్డి నీటిని విడుదల చేశారు ఈ నీరు కృష్ణమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ కార్యక్రమంలో నీటి పారుదల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు ఆయన ఆధ్వర్యంలో మీరు కృష్ణమ్మ నుంచి విడుదల చేశారు ప్రత్యేక పూజలు నిర్వహించి చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయలసీమ రైతాంగానికి సాగునీరు తాగునీరు అన్నిటికీ ఉపయోగపడతాయని ఈ నీరు విడుదల అయితే రైతులు అంతా సుఖ సంతోషాలతో పంటలు బాగా పండించుకుంటారని అన్నారు రాయలసీమ ప్రాంతానికి నీరు అందిస్తే అన్ని రకాలుగా రైతులు అంతా బాగుంటారని తెలిపారు గాలేరు నగరి కాల్వకు నీరు విడుదల అయింది కాబట్టి ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని వారు హెచ్చరించారు ఈ నీటి వలన రాయలసీమ ప్రాంతం అంతా సాగునీటితో ఇబ్బంది లేకుండా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి టిడిపి నాయకులు ఎన్డీఏ గుడమే నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు క్రమశిక్షణ అవసరం

## ఎమ్మెల్యేలు వరద, ఆది

## తెలుగుదేశం నాయకులు రామచంద్రా రెడ్డి



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ : క్రమశిక్షణ, దేహ ధారుధ్యం, ఉపాధ్యాయుల పట్ల నమ్మకం,గౌరవం నేటి విద్యార్థులకు ఉండాల్సిన లక్షణాలు అని,అవి వారి భావి జీవితానికే కాకుండా దేశ అభ్యున్నతికి తలమానికంగా నిలుస్తాయని,అలాంటి విద్యను శ్రీ సరస్వతి విధ్యామందిరం అందిస్తుందని శాసనసభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డి అన్నారు. శనివారం స్థానిక వైఎమ్మార్ కాలనీ లోని సరస్వతి విద్యా మందిరంలో ఏర్పాటుచేసిన జోనల్ స్థాయి పిల్లల ఆటల పోటీల ప్రారంభ వేదికపైమస్లాడుతూ మునిసిపల్ అనీబిసెంట్ హైస్కూల్ నందు అనంతపురం సరస్వతి విద్యాపీఠం వారు పిల్ల ఆటల పోటీలు ఏర్పాటుచేసి,అందుకు ప్రొద్దుటూరును వేదిక చేయడం గర్వకారణమని అన్నారు. అనంతరం జమ్మలమడుగు శాసనసభ్యులు చదిపిరాల్ల ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ పిల్లలు పెద్దలపై గౌరవం,చదువులో శ్రద్ధ,ఉపాధ్యాయుల పట్ల నమ్మకం, గౌరవం,తమ జీవితంలో సాధించాల్సిన లక్ష్యం పట్ల నిబద్ధత ఉంటే వాళ్ళు సాధించలేనిది ఏదీ లేదన్నారు.సరస్వతీ విద్యాపీఠం కోసం తాను గతంలో లక్ష రూపాయలు 4లో

# గండి క్షేత్రంలో ఘనంగా ప్రారంభమైన శ్రావణమాస మహోత్సవాలు



చక్రాయపేట మేజర్‌న్యూస్: చక్రాయపేట మండలం శ్రీ గండి వీరాంజనేయ స్వామి దేవస్థానం నందు ఘనంగా ప్రారంభమైన శ్రావణ మాస ఉత్సవాలు ప్రారంభమయ్యాయి .ఈ కార్యక్రమాల్లో భాగంగా మొదటి శ్రావణ శనివారం కావడంతో అంజన్నను ప్రత్యేకంగా తెప్పించిన పూలతో అలంకరించి భక్తులకు స్వామి వారు దర్శన భాగ్యం ఆలయ ప్రధాన అర్చకులు కేసరి, రాజా స్వాముల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ నేటి నుంచి నాలుగు శనివారాలపాటు ఘనంగా జరగనున్న శ్రావణమాస ఉత్సవాలు తెల్లవారుజాము నుంచే అంజన్న దర్శనానికి తరలివస్తున్న భక్తులు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లు చేసిన ఆలయ పాలకమండలి సభ్యులు, అధికారులు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ఆలయం సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# యూనివర్సిటీ టాపర్స్‌గా ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ : యూనివర్సిటీ టాపర్స్‌గా జమ్మలమడుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు యోగి వేమన విశ్వవిద్యాలయం విడుదల చేసిన రెండవ సెమిస్టర్ మరియు నాలుగవ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనపరచి యూనివర్సిటీ టాపర్స్ గా రావడం పట్ల జమ్మలమడుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి చంద్రశేఖర్ హర్షం వ్యక్తం చేయడం జరిగినది.తమ కళాశాలలో చదువుతున్న బిఏ ఎకనామిక్స్ ఆనర్స్ విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించడంతోపాటు, యూనివర్సిటీ ర్యాంకులు సాధించడం పట్ల కళాశాల ప్రిన్సిపల్ అభినందనలు తెలియజేయడం జరిగినది.బిఏ ఎకనామిక్స్ ఆనర్స్ విభాగంలో మాధవి 9.67, చందు 9.33, చాందిని 9.33, గౌరీ మోహన్ 9.33, సౌజన్య 9.33, ప్రమీల 9.33, హారిక 9.33 , శీనివాసులు 9.0, శివ కిషోర్ రెడ్డి 9.0 , సతీష్ కుమార్ నాయక్ 9.0, నాలుగవ సెమిస్టర్ ఫలితాలలో ప్రియాంక 9.13 , పవన్ 9.40, విశ్వనాథ్ 8.30, పార్థసారథి 8.40, రవికుమార్ 8.13, ఈశ్వర్ 8.8 , శివకుమార్ 8.7,పాయింట్లతో ఉత్తమ ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపల్ మరియు ఎకనామిక్స్ అధ్యాపకులు డాక్టర్ ఎం సుధీర్ రెడ్డి, బాబూరావు, వైస్ ప్రిన్సిపల్ సంజీవరెడ్డి విద్యార్థులకు అభినందనలు తెలియజేయడం జరిగినది.

# సహస్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానశిబిరం



చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్: చింతకొమ్మదిన్నె మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం రక్త దాన నిర్వహించడం జరిగింది. సహస్ర ఫౌండేషన్ అధ్యక్షుడు నాగమల్లారెడ్డి గారు మాట్లాడుతూ ఇప్పటికే యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విలువైన ప్రాణాలను సైతం కాపాడాలని రక్తదానం చేశారు వారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియచేసుకుంటూ గ్రామస్థాయిలో కూడా రక్తదాన పట్ల అవగాహన పొంది వీలైనంతవరకు రక్తదానం చేయాలనే పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో చింతకొమ్మదిన్నె యువకులు సహస్ర ఫౌండేషన్ సభ్యులు మౌలాలి.సద్దాం. షరీఫ్ .అబివుల్ల రఫీ.రెడ్డి భాష,పిరాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాలు ఇవ్వక పోతే ఆందోళన చేస్తాం

## విద్యార్థి సంఘం నేత డిఎం ఓబులేసు



కడప సిటి మేజర్‌న్యూస్: క్యాథలిక్ ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేస్తున్న వారికి తీవ్ర అన్యాయం జరిగిందని గ్రేటర్ రాయలసీమ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి ఎం ఓబులేసు యాదవ్ అన్నారు శుక్రవారం స్థానిక వైఎస్సార్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు సీనియారిటీ ఉన్న ఉద్యోగులను పక్కన బెట్టి డబ్బులిచ్చిన వారికి ఉద్యోగాలు, ప్రమోషన్లు ఇచ్చారని విమర్శించారు ఈ విషయం పై వచ్చే సోమవారం ప్రజా పిర్యాదుల వేదిక లో కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరుగుతుందని చెప్పారు అనంతరం మరియా పురం కు చెందిన జి ఆరోగ్య మేరి మాట్లాడు తూ తాను వికలాంగు రాలునని గత 15 సంవత్సరాలుగా కడప ఆర్ సి ఎం ఎయిడెడ్ స్కూల్లో కుటుంబ పోషణ కోసం 1000/ వెయ్యి రూపాయల జీతంతో పనిచేశానని చెప్పారు తాను గత 10 సంవత్సరాలు మరియా పురం హైస్కూల్‌లో, 3 సంవత్సరాలు బుగ్గల పల్లెలో, 2 సంవత్సరాలు ఆరోగ్యమాత స్కూల్‌లో పనిచేయడం జరిగిందని చెప్పారు. అయితే మా ఉద్యోగాలన్నీ కమిటీ పేరుతో ఒక్కో పోస్టును లక్షల రూపాయలకు అమ్ముకున్నారని ఆవేదన వ్యక్తంచేశారు ఇందులో తమకు అన్యాయం చేసి డబ్బులు ఇచ్చిన వారికి వారి బంధువులకు ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని చెప్పారు ఈ విషయంలో సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తన లాంటి పేదవారికి న్యాయం చేయాలని కోరారు ఈ సమావేశంలో లక్ష్మి,శిరీషా, తదితరులు పాల్గొన్నారు

# మానవత ఆధ్వర్యంలో భక్తులకు ఉచిత త్రాగునీరు



వేంపల్లె మేజర్‌న్యూస్: మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో భక్తుల కోసం ఉచిత త్రాగునీరు ఏర్పాటు చేశారు. శ్రావణమాసం శనివారాల్లో గండి వీరాంజనేయ స్వామి దేవస్థానానికి కాలినడకన వెళ్లే భక్తుల సౌకర్యార్థం ఉచిత త్రాగునీరు శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు మానవత సంస్థ ఛైర్మన్ బి.చక్రపాణిరెడ్డి తెలిపారు. తమ సేవాసంస్థ ద్వారా వివిధ సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సేవాసంస్థ సహా య ఛైర్మన్ కావలి క్రిష్ణతేజ, అధ్యక్షుడు పోతిరెడ్డి శ్రావణ్, ప్రతినిధులు ఓబుల్ రెడ్డి, చల్లా బాలాజీ, మధు, శ్రీకళ, ఎంపిటిసి మణిగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పల్లేటి మృతి నాటక రంగానికి తీరని లోటు



కడప అర్బన్ మేజర్ న్యూస్: వందలాది నాటకాలు రాసి మన జిల్లా కీర్తిని ప్రపంచవ్యాప్తం చేసిన పల్లేటి లక్ష్మీ కులశేఖర్ శుక్రవారం పరమపదించారని వైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి, డాక్టర్ కొప్పోలు రెడ్డి శేఖర్ రెడ్డి,నాటక రంగ కళాకారులు శనివారం కడపలో ఆయన భౌతికకాయానికి నివాళులు అర్పించారు.కథలు, కథానికలు, నవలలు, కవితలు, గేయాలు, వ్యాసాలు, నాటకాలు, నాటికలు,హరికథలు, బుర్రకథలు, ఒగ్గు కథలు,నృత్య నాటికలు,కావ్యాలు, టీవీ నాటికలు, టీవీ సీరియల్స్, సినిమాలు, రేడియో నాటికలు, పాటలు,పద్యాలు- ఇలా ఎన్నో ప్రక్రియల్లో నైపుణ్యం చూపిన పల్లేటి లక్ష్మీ కులశేఖర్ మరణం నాటక రంగానికి తీరని లోటని అన్నారు.1954 డిసెంబర్ 3 వ తేదీన కడప జిల్లా రాయచోటి తాలూకా గడికోట గ్రామం లో లక్ష్మీ కులశేఖర్ జన్మించారని, అయన 250 కి పైగా పౌరాణిక, చారిత్రక, సాంఘిక నాటకాలను సమ ప్రతిభతో రాశారని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే నంది నాటక పోటీల్లో ఎక్కువ నంది బహుమతులు గెలుచుకున్న ఘనత పల్లేటికే దక్కుతుందని అన్నారు.

# రాజంపేటకు 'రాజు'నే సరైనోడా!

(మొదటి పేజీ తరువాయి)

అసెంబ్లీ నియోజకవర్గంలో నడపగల చాతుర్యం ఉన్న నాయకుడు ఎవరో ఇప్పటికే అధిష్టానానికి స్పష్టమైన ఆదేశాలు ఉన్న చాలామంది మాత్రం పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు అయితే బాగుంటుందని కోరుకుంటున్నారు.

**జగన్మోహన్ రాజే ఎందుకు?**

టిడిపి పార్లమెంట్ అధ్యక్షులుగా ఉన్న చమర్తి జగన్మోహన్ రాజు నే రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గానికి ఇన్చార్జిగా నియమిస్తే బాగుంటుందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఆయననే ఎందుకు నియమించాలి అంటే మాత్రం అనేక కారణాలు స్పష్టంగా కళ్ళ ముందు కనబడతాయి. ఎందుకు ప్రధాన కారణం పార్టీ కార్యక్రమాలు నిర్వహించడంలో ఆయన ప్రతిపక్షంలో ఉన్నప్పుడే సక్సెస్ అయ్యారు. నారా లోకేష్ పాదయాత్ర సమయంలోను ఆయన చూపిన చొరవ, అన్నమయ్య జిల్లాలలో పార్టీ అధినేతలు పర్యటించినప్పుడు ఆ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో ఆయన చేసిన కృషి, అలాగే రాజంపేట నియోజకవర్గంలో అసెంబ్లీ టికెట్ ఆశించి మండలాలలోనూ, గ్రామాలలోనూ టిడిపి నాయకుల్లో కార్యకర్తల్లో ప్రత్యేక అభిమానులను సంపాదించుకోవడం, మొన్న జరిగిన ఎన్నికల్లో జిల్లా అధ్యక్షునిగా మెజార్టీ స్థానాలు గెలిచడంలో కీలకపాత్ర వహించడం, విద్యా సంస్థల అధినేతగా అందరికీ సుపరిచితుడు కావడం, టిడిపి నాయకులను కార్యకర్తలను అక్కున చేర్చుకుంటూ ఉండటం, అన్నిటికంటే ముఖ్యంగా వివాదరహితుడు కావడం, టిడిపికి కరుడుగట్టిన నమ్మిన బంటు కావడం ఇలా రాజంపేటలో రాజును రథసారథిగా నియమించేందుకు అనేక కారణాలు చెప్పవచ్చని పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు తెలియజేస్తున్నారు. మరి అధిష్టానం మనసులో ఏముందో తెలియదు కానీ మొత్తానికి రాజంపేటలో టిడిపి బలోపేతానికి రాజు పగ్గాలు చేపట్టవలసిన సమయం మాత్రం ఆసన్నమైందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

# దేవాదాయశాఖ మంత్రిని కలిసిన టిడిపి నేతలు

## కొత్త పాలక మండలికి నోటిఫికేషన్ విడుదల చేయాలని వినతి



వేంపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని వేంపల్లెకు చెందిన టిడిపి నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం ఆత్మకూరులో మంత్రిని, టిడిపి మాజీ జిల్లా కార్యదర్శి పివి రమణ, దేవస్థానం మాజీ ఛైర్మన్ ఎద్దుల కొండ్రాయుడు, మాజీ వార్డు సభ్యుడు రామకృష్ణారెడ్డి, భాస్కర్ రెడ్డి(ఎల్బిఆర్)లు కలిసి వృషబాచలేశ్వర స్వామి దేవస్థానం పాలక మండలిపై చర్చించారు. 3 నెలల క్రితమే పాలక మండలి పదవి కాలం ముగిసిందని మంత్రి దృష్టికి వారు తీసుకెళ్లారు. వృషభాచలేశ్వర స్వామి దేవస్థానం నూతన పాలక మండలి ఏర్పాటుకు నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. అప్పటి నుండి దేవస్థానంకు నూతన పాలక మండలి ఏర్పాటు కాలేదని తెలిపారు. నూతన పాలక మండలిని ఏర్పాటుకు నోటిఫికేషన్ ఇవ్వాలని మంత్రిని కోరారు. అలాగే గత ప్రభుత్వంలో ఏర్పాటైన గండి దేవస్థానం పాలక మండలి సభ్యులు రాజీనామా చేయలేదని మంత్రితో అన్నారు. అందుకు స్పందించిన మంత్రి త్వరలోనే గండిక్షేత్రాన్ని సందర్శించి, పాలక మండలిని రద్దు చేస్తామని, కొత్త పాలక మండలికి నోటిఫికేషన్ విడుదల చేస్తామన్నారు. అలాగే వృషభాచలేశ్వర స్వామి దేవస్థానం నూతన పాలకమండలికి కూడా నోటిఫికేషన్ విడుదల చేస్తామని హామీ ఇచ్చారని టిడిపి నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగాల గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

# అంబేద్కర్ సేన రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా ముత్యాల ప్రసాద్ రావు



పోరుమామిళ్ల, మేజర్ న్యూస్ : అంబేద్కర్ సేన రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీగా పోరుమామిళ్ళకు చెందిన ముత్యాల ప్రసాద్ రావు ను నియమించిన ఆల్ ఇండియా అంబేద్కర్ సేన నేషనల్ సెక్రటరీ రెడ్డి మల్ల శ్రీనివాస్ నియమించడం జరిగినది . ప్రజలకు సంబంధించిన సమస్యలు ఏవైనా ఉంటే అధికారుల దృష్టికి మరియు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించే విధంగా, ఎల్లవేళలా ప్రజలకు సహాయ సహకారాలు అందజేస్తానన్నారు. నాపై నమ్మకం ఉంచి నాకు ఈ బాధ్యతను అప్పగించిన అంబేద్కర్ సేన నేషనల్ సెక్రటరీ రెడ్డి మల్ల శ్రీనివాస్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# హౌసింగ్ అధికారులకు భయం దేనికో?

## నెల రోజులుగా లిస్ట్ అడుగుతున్నా ఇవ్వని వైనం ...ఏం మాయ చేశారంటున్న ప్రజలు

కురబలకోట మేజర్ న్యూస్: కురబలకోట మండలంలో హౌసింగ్ లబ్ధిదారుల వివరాలు అడిగితే అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. ఎలాంటి అవకతవకలు లేనప్పుడు ప్రజలు అడిగిన సమాచారం ఇవ్వడానికి అంత భయమెందుకని నవ్వుకుంటున్నారు. గత ప్రభుత్వంలో అధికారులు ఎన్నో అవకతవకలకు పాల్పడ్డారని విమర్శలు ఉన్నాయి. నెలరోజులుగా కొందరు లిస్ట్ అడుగుతున్నా ఇవ్వకపోవడానికి అదేకారణమై ఉంటుందని అనుకుంటున్నారు. మండలంలో ఎన్నో అవకతవకలు జరిగాయని, పాత ఇండ్లకే బిల్లులు పెట్టి నీకింత నాకింత అన్న చందంగా అప్పనంగా మింగేశారని ప్రజలు అనుకుంటున్నారు. అవకతవకలేమీ జరగకపోతే కొందరు నెలరోజులుగా లిస్ట్ అడుగుతున్నా ఎందుకు ఇవ్వడం లేదని వారు ప్రశ్నిస్తున్నారు. పాత ఇండ్లకే కాక పశువుల కొట్టాలకు కూడా బిల్లులు చేశారని అంటున్నారు. అడిగినంత ఇస్తే హౌసింగ్ అధికాఆరి ఇండ్లు కట్టకపోయినా ఏదో ఒకటి చూపి బిల్లులు చేశారని విమర్శలు ఉన్నాయి. హౌసింగ్ అధికారులు లిస్ట్ అడిగితే ఆయా పంచాయతీకి సంబంధించి అదే సచివాలయాల్లో తీసుకోవాలని చెప్తున్నారన్నారు. అక్కడ అడిగితే మండల అధికారి దగ్గరే తీసుకోవాలని వారు చెప్తున్నారన్నారు. ఎలాంటి అవకతవకలు లేకపోతే ఒకరిమీద ఒకరు చెప్పుకుంటూ కాలయాపన చెయ్యడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. మండలంలో హౌసింగ్ పై సమగ్రవిచారణ జరిపితే ఎన్నో అవకతవకలు బయట పడగలవని తెలుస్తున్నది. దీనిపై పైఅధికారులు చొరవచూపి విచారణకు ఆదేశాలివ్వాలని , లేనిపక్షంలో కలెక్టర్ కు పిర్యాదు చేయనున్నట్టు ప్రజలు చెప్పుతున్నారు. ఏది ఏమైనా కురబలకోట మండలంలో హౌసింగ్ అధికారులు కుంభాలు కుంభాలు మింగేశారని ప్రజలు వాపోతున్నారు.

## మోహన్ బాబు యూనివర్సిటీ సైన్స్ పోటీలలో "వీఎస్ఎన్" విజయభేరి



పీలేరు మేజర్ న్యూస్ నేషనల్ స్పేస్ డే-2024 వేడుకలలో భాగంగా మోహన్ బాబు యూనివర్సిటీ)లో శనివారం జరిగిన సైన్స్ ఫెయిర్ అండ్ క్విజ్ పోటీలలో పీలేరుకు చెందిన వీఎస్ఎన్ సిద్ధార్థ విద్యాసంస్థల విద్యార్థులు విజయదుందుభి మోగించారు. నేషనల్ స్పేస్ డే వేడుకలలో భాగంగా ఈనెల 8, 9 తేదీలలో రంగంపేటలోని మోహన్ బాబు యూనివర్సిటీలో ఉమ్మడి చిత్తూరు, నెల్లూరు జిల్లాలలోని ఉన్నత పాఠశాల విద్యార్థులకు సైన్స్ ఫెయిర్ అండ్ క్విజ్ పోటీలు నిర్వహించారు. ఆ పోటీలలో సుమారు 60 పాఠశాలల విద్యార్థులు పోటీపడగా వీఎస్ఎన్ సిద్ధార్థ విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారు. అనేక రౌండ్ల పోటీలలో అనేక ఉత్కంఠ క్షణాల నడుమ ఎటువంటి ఒత్తిడికిలోను కాకుండా పాల్గొన్న మొదటి ప్రయత్నంలోనే ప్రథమ స్థానం సాధించిన వీఎస్ఎన్ విద్యార్థులను మోహన్ బాబు యూనివర్సిటీ, ఇస్రో(ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్, ఎన్ఏఆర్ఎల్ నేషనల్ అట్మాస్పియర్ రీసెర్చ్ లేబరేటరీ ప్రతినిధులు అభినందించారు. ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులను, వారిని తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను వీఎస్ఎన్ సిద్ధార్థ విద్యాసంస్థల అధినేత్రి మాధవి ప్రత్యేకంగా అభినందించారు.

## పీలేరు సిఐగా బాధ్యతలు చేపట్టిన యుగంధర్



పీలేరు మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా నియోజకవర్గ కేంద్రమైన పీలేరు అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ యుగంధర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న మోహన్ రెడ్డిని రాయచోటికి బదిలీ చేశారు. యుగంధర్ గతంలో బద్వేల్ సిఐగా పనిచేశారు. పోలీస్ శాఖలో బదిలీల కార్యక్రమంలో భాగంగా ఆయనను పీలేరు సిఐగా నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతలను పరిరక్షిస్తామని ఎలాంటి అవాంఛనీయ కార్య క్రమాలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపడతామని. ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని. ఆటో డ్రైవర్లు ప్రతి ఒక్కరు లైసెన్స్ కలిగి ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలను తమ సిబ్బంది ద్వారా నియంత్రిస్తానని, రద్దీగా ఉన్న ప్రాంతాలలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని ఆర్టీసీ బస్టాండు వారపు సంత తదితర ప్రాంతాలలో దొంగతనాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని సర్కిల్ పరిధిలోని అన్ని గ్రామాలలో రాత్రివేళలో దస్తి వేయిస్తామని యుగంధర్ తెలిపారు.

## ఎస్పీ విద్యాసాగర్‌ను కలిసిన బిజెపి నేతలు



రాజంపేట మేజర్ న్యూస్: అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడుని బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు,బిజెపి రాజంపేట పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. రాయచోటి లోని ఎస్పీ కార్యాలయానికి వెళ్లి ఆయనను శాలువాతో సన్మానించారు. అన్నమయ్య జిల్లా నుంచి చాలామంది గల్ఫ్‌కు వెళ్లి మోసపోతున్నారని ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. గల్ఫ్ బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని కోరారు.

### ఎస్సీ వర్గీకరణకు

## సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు మాలలు ఏకమవ్వాలి



రాజంపేట, మేజర్ న్యూస్: ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై మాలలు అంతా ఏకమై పోరాడాలని అంబేద్కర్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు పోలంరెడ్డి మల్లికార్జున తెలియజే శారు. శనివారం రాజంపేట అన్నమయ్య సర్కిల్‌లో రాజంపేట డివిజన్ నాయకులు విలేకరుల ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ ప్రెస్ మీట్‌లో అంబేద్కర్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు పోలంరెడ్డి మల్లికార్జున మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు లింగం సంజీవ మాల మహానాడు సలహాదారులు భాస్కర్ వారణాసి శివ మాట్లాడుతూ 1952 సంవత్సరం నుండి ఇప్పటివరకు రిజర్వేషన్లు కావచ్చు ఎస్సి కార్పొరేషన్ నిధులు మంజూరు చేయడం తప్ప, మంజూరైన నిధులు ఏమైపోతున్నాయో ఏ దారి మళ్లి పోతున్నాయో అర్థంకాని పరిస్థితి ఉందని, అలాగే ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులు ఎన్ని ఉన్నాయి, ఇంకెన్ని ఇవ్వాలి వాటిపై చర్చల్సిన బాధ్యత ప్రభుత్వాని పై ఉందని, రాజ్యాంగబద్ధంగా జనగణమన ప్రాతినిథ్యం ప్రకారం మెజార్టీ పీపుల్స్ తీసుకుని వర్గీకరణ చేయాలని, అలా కాకుండా రాజకీయ స్వార్థాల కోసం వర్గీకరణ విభజించి ఎస్సీల మధ్య చిచ్చులు పెడుతున్న విషయాన్ని పూర్తిగా ఖండిస్తున్నామన్నారు. మాలా మాదిగ సోదరులు ఇద్దరు అన్నదమ్ములమే అని, రాజ్యాంగం ప్రకారం విడదీయడం ఎంతవరకు సమంజసమని, జనాభా ప్రాతినిత్య ప్రకారం మెజార్టీ పీపుల్స్ తీసుకుని సుప్రీంకోర్టులలో విభజన జరగాలి అందుకని వర్గీకరణకు వ్యతిరేకంగా సోమవారం ఉదయం 9 గంటల నుండి11 గంటల వరకు ఆర్ అండ్ బి బంగ్లా అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి సబ్ కలెక్టర్ ఆఫీస్ వరకు భారీ ఎత్తున ర్యాలీగా వెళ్లి రాజంపేట సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయాలని, ప్రతి మాలపల్లి నుండి ప్రతి ఇంటి నుండి మాల సైనికులు మాల సింహాల భారీ ఎత్తున తరలిరావాలని మాలల ఐక్యత ఈ ప్రెస్ మీట్ ద్వారా పిలుపునిస్తున్నామన్నారు. సమావేశంలో నాయకులు పంది కాళ్ల జయరాం, పిల్లి కన్నయ్య, శ్రీనివాసులు, రమణయ్య, అంబేద్కర్ సేవాసమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జెట్టి చిరంజీవి పాల్గొన్నారు.

## 104 వాహనం ద్వారా రోగులకు సేవలు



రాజంపేట రూరల్, మేజర్ న్యూస్: రోజు ఏదో ఒక గ్రామ పంచాయతీకి వెళ్లి 104 వాహనం ద్వారా రోగులకు సేవలు అందించాలని అన్నమయ్య జిల్లా వైద్యాధికారి డాక్టర్ కొండయ్య సూచించారు. రాజంపేట మండలం పోలి గ్రామంలో 104 వాహనం ద్వారా అందిస్తున్న సేవలను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రిజిస్టర్ పరిశీలించి ఇప్పటి వరకు ఎంతమందికి ఏ పరీక్షలు చేశారు, ఏ మందులు ఇచ్చారని 104 వాహన సేవలు అందిస్తున్న డాక్టర్ అశ్విన్ చంద్రను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## ఉచిత ఇసుక ప్రకటనతో వినియోగదారుల్లో ఆనందం

### షేక్ షఫి సాహెబ్



పీలేరు మేజర్ న్యూస్ ముఖ్యమంత్రి గా నారా చంద్రబాబు బాధ్యతలు చేప ట్టిన వెంటనే అందరి అభివృద్ధికై ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వెని వెంటనే కార్యాచరణకు శ్రీకారం చుట్టారు ఇందులో భాగంగా ఉచిత ఇసుక ప్రకటనతో వినియోగదారులు ఆనందపడుతున్నారని పీలేరు నియోజకవర్గం టిడిపి సీని యర్ నాయకులు ప్రముఖ పారిశ్రామికవేత్త షేక్ షఫీ సాహెబ్ తెలిపారు. గత ప్రభుత్వంలో ఇసుక రవాణాపై ఎన్నో ఆంక్షలు విధించారు అమ్మారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రభుత్వం ఇసుక అమ్మ కంపై ఎన్నో విమర్శలు వచ్చాయి. ఇండ్ల నిర్మాణాలు కై సిమెంట్ రోడ్ల నిర్మాణం కాలువలకు కర్మగారాలకు ప్రాజెక్టులకు చెక్ డాం నిర్మాణాలకు ఇసుక ప్రధాన పాత్ర పోషిస్తున్నది ఐదు సంవత్సరాలలో ఆంక్షలు కారణంగా భవన నిర్మాణ కార్మికులు రోడ్డున పడ్డారు. ఆ ప్రభుత్వం ఇచ్చిన ఇంటి నిర్మాణాల పనులు నత్తనడకలు నడిచాయి సిమెంటు స్టీలు ఇటుక కంకర ధరలు పడిపోయాయి ఇసుకను ట్రాక్టర్ యజమానులు రాత్రి వేళల్లో నదులు కుంటల నుండి సేకరించి పదివేల నుండి 15వేల వరకు అమ్ముకున్నారు పోలీసు రెవిన్యూ శాఖ వారు ట్రాక్టర్ యజమానులపై ఎన్నో కేసులు పెట్టారు మరి కొంతమంది నుండి వారు డబ్బులు కూడా వసూలు చేసి వదిలేసారు ప్రస్తుతం చంద్రబాబు ఇసుక ఉచిత ప్రకటన చేయడంతో వినియోగదారులలో ఆనందం కనబడుతున్నదని షేక్ షఫీ సాహెబ్ తెలిపారు.

## జీవో నెంబర్ 117ను రద్దు చేయాలి

### తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం

రామాపురం మెజర్ న్యూస్: జీవో నెంబర్ 117 రద్దు చేయాలని అన్నమయ్య జిల్లా తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘం నాయకులు రాష్ట్ర మంత్రి నారాయణ ను శనివారం నెల్లూరులో కలసి వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలల నిర్వహణ గ్రాంట్ సకాలంలో విడుదల చేయాలని ఉపాధ్యాయుల సమస్యలపై మంత్రితో చర్చించి వినతిపత్రం అందజేయడం జరిగింది అన్నారు మంత్రిని కలిసిన వారిలో తెలుగు నాడు ఉపాధ్యాయుల సంఘం ఉపాధ్యక్షుడు పిచ్చిరెడ్డి రామచంద్ర సంజీవరెడ్డి సుబ్రహ్మణ్యం సుధాకర్ మనోహర్ రెడ్డి పిడి రామచంద్ర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## పలువురు ఎస్సైలు బదిలీ

రైల్వే కోడూరు, మేజర్ న్యూస్‌బీ రైల్వే కోడూరు నియోజకవర్గం లో అన్ని మండలాల పోలీస్ స్టేషన్ నందు ఎస్సైలు బదిలీ అయ్యారు. ఈ మేర కు ఉన్నతాధికారుల నుండి ఆదేశాలు జారీ అయ్యాయి. చిట్వేల్ పోలీస్ స్టేషన్ వినోద్ కుమార్, రైల్వే కోడూరు లోకేష్, ఓబులవారిపల్లికి మహేష్, పుల్లంపేటకు మోహన్ కుమార్ గౌడ్, పెనగలూరు కు రవి ప్రకాష్ లు నియమితులయ్యారు. సాధారణ బదిలీల్లో భాగంగా నియోజకవర్గంలోని ఐదు మండలాలలో ఎస్ఐలు బదిలీ అయ్యారు.

**CHANGE OF NAME**

I, MAHAMMAD UMER (OLD NAME), R/O. D.NO. 2/15, NAIDUVARIPALLI, PENAGALUR (M), ANNAMAYYA (DT), A.P., HEREBY CHANGED MY NAME AS MOHAMMAD UMAR (NEW NAME) S/O. SHAIK HANEEF.

## బ్లాక్ మెయిల్ రాజకీయం చేస్తున్న వైఎస్.జగన్!. సుంకర వేణుగోపాల్



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ గత వైసిపి పాలనలో దాడులు, దౌర్జన్యాలు, భూకబ్జాలు, ఇసుకదోపిడీలతో అక్రమార్జనలకు పాల్పడి ప్రజలను జలగల్లా పీల్చి పిప్పిచేస్తూ, మరోవైపు అప్పులు చేసి వారికి సంక్షేమపథకాలు యిస్తున్నామని మభ్యపెట్టడంతో ఐదేళ్ళు విసిగివేసారిన ప్రజలు తెలుగుదేశం కూటమికి తిరుగులేని మెజారిటీ యిచ్చి అధికారంలో కూర్చబెట్టడంతో ఈ ఓటమిని జీర్ణించుకోలేని వైఎస్.జగన్మోహనరెడ్డి ప్రజాతీర్పును గౌరవించకుండా, ప్రజాసమస్యలను గాలికొదిలేసి, రాష్ట్రంలో లేకుండా ఢిల్లీ గల్లీల్లో తిరుగుతూ హైదరాబాదు, బెంగుళూరు ప్యాలెస్ లలో కాలాక్షేపం చేస్తూ ప్రతిపక్ష హోదా కావాలని, 900 మంది సెక్యూరిటీ కావాలని ప్రభుత్వాన్ని, కోర్టులను బ్లాక్ మెయిల్ చేస్తున్న తరుణంలో ఇతని ప్రవర్తన నచ్చని తనతో వున్న 11 మంది వైసిపి ఎమ్మెల్యేలు, ఇతర ద్వితీయశ్రేణి నాయకులు, కార్యకర్తలు కూడా రాజీనామాలు చేస్తూ ఇతర పార్టీల వైపు తొంగిచూస్తున్నారు కాబట్టి ఇంట్లో కూర్చుని ప్రెస్ మీట్లు పెట్టకుంటూ, పబ్లిక్ లో బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడకుండా అసెంబ్లీకి వచ్చి గత ఐదేళ్లలో మీరు పాల్పడిన విధ్వంస నిర్వాహకాలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేసిన యీ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ బిసి సెల్ రాష్ట్రకార్యదర్శి సుంకర వేణుగోపాల్, కడప పార్లమెంటరీ తెలుగు వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్, కడప పార్లమెంటరీ బిసి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పి.ఎస్.ఎస్.సుబ్బరాజు, తెలుగుయువత నాయకులు ఆర్.మహేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## గండిలో భారీగా స్తంభించిన ట్రాఫిక్

చక్రాయపేట మేజర్‌న్యూస్ : శ్రావణ మాసోత్సవాల్లో భాగంగా కడప జిల్లా చక్రాయపేట మండలం గండి ఆంజనేయ స్వామి క్షేత్రం భక్తులతో పోటెత్తింది. రాయలసీమ జిల్లాల నుంచి భారీగా అంజన్న భక్తులు వేలాది మంది తరలి రావడంతో ట్రాఫిక్ భారీగా స్తంభించింది. దీంతో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. రహదారి పొడవునా వాహనాలు బారులుతీరడంతో ట్రాఫిక్ నియంత్రించడం పోలీసులకు ఇబ్బందిగా మారింది. గంటల తరబడి రాకపోకలు స్తంభించడంతో భక్తులు ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు, మహిళలు నరకం చూస్తున్నారు.

## సంజీవరాయునికి భక్తుల నీరాజనం

**శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి ప్రాకార ఉత్సవం**



రాజుపాలెం,మేజర్ న్యూస్: జిల్లాలో ప్రసిద్దిగాంచిన వెల్లాల శ్రీ చెన్నకేశవ సంజీవరాయ స్వామికి శ్రావణమాసం సందర్భంగా శనివారం భక్తులు నీరాజనం పలికారు. శ్రీ సంజీవరాయ స్వామికి తెల్లవారుజాము నుండి ప్రత్యేక ఆకు పూజలు,అభిషేకాలు వడమాల తదితర పూజా కార్యక్రమాలు అర్చకులు ఘనంగా నిర్వహించారు. సంజీవరాయ స్వామిని దర్శించుకునేందుకు ధ్యాన మందిరంలో భక్తులు బారులు తీరి ఉన్నారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి సంజీవరాయ స్వామి ఉత్సవ విగ్రహాలను పల్లకిలో కూర్చుండా పెట్టి ఆలయ సాంప్రదాయ ప్రకారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మేళాలు తాళాల మధ్య పల్లకిని భక్తులు మోసుకుంటూ ప్రాకార ఉత్సవం నిర్వహించారు. చెన్నకేశవ సంజీవరాయ గోవిందా అంటూ భక్తులు ఈ ఉత్సవంలో పాలుపంచుకున్నారు. శ్రావణమాసం సందర్భంగా జిల్లా నలుమూలల నుంచే కాకుండా కర్నూలు,నంద్యాల, అనంతపురం జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో స్వామి వార్లను దర్శించుకున్నారు. సంజీవరాయ,ఆర్యవైశ్య అన్నదాన సత్రాల్లో భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఆలయ ఆవరణంలోని వరసిద్ది వినాయక,వీరభద్ర,గంగ పార్వతీ సమేత భీమిలింగేశ్వర స్వామి లక్ష్మీ నరసింహస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బి.వి.నరసయ్య, దేవస్థానం మాజీ చైర్మన్ రామ సుబ్బారెడ్డి సుబ్బిరెడ్డి,లక్ష్మీనారాయణ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ రామ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## వేముల ఎస్.ఐగా ప్రవీణ్ కుమార్ బాధ్యతలు



వేముల,మేజర్‌న్యూస్: వేముల మండలం నూతన ఎస్.ఐ గా పి.ప్రవీణ్ కుమార్ శనివారం ఉదయం స్థానిక వేముల పోలీస్ స్టేషన్ లో బాధ్యతలు చేపట్టారు.గతంలో ఇక్కడ ఎస్.ఐ గా పని చేస్తున్న జే ధనుంజయుడు ప్రొద్దుటూరు 3 టౌన్ కి ట్రాన్స్‌ఫర్ కావడం తో ఆయన స్థానం లో వేంపల్లి అర్బన్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న పి. ప్రవీణ్ కుమార్ ఇక్కడికి సాధారణ బదిలీల్లో రావడం జరిగింది. శనివారం ఉదయం ఆయన వేముల మండలం ఎస్ఐగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై పి.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ వేముల మండలంలో ఎక్కడైనా ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన, మట్కా జూదం, మంగతాయి వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన చట్ట పరమైన చర్యలు తీసుకుంటాం అని ఆయన హెచ్చరించారు. శాంతిభద్రతలు పరిరక్షణకు ప్రజలందరూ సహకరించాలని,ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా వచ్చి కలవవచ్చునని అన్నారు.అక్రమ మద్యం తదితరవాటిపై ప్రత్యేక దృష్టి సాదిస్తామని,అలాంటి విషయాలు తెలియజేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. వేముల మండల నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన పి.ప్రవీణ్ కుమార్ కు పోలీసు సిబ్బంది స్వాగతం పలికారు.అంతక ముందు ఎస్ ఐ ప్రవీణ్ కుమార్,ధనుంజయుడులను సిబ్బంది ఘనంగా సన్మానించారు.

## ఎస్సై మధుసూదన్ రెడ్డిని సన్మానించిన టిడిపి నాయకులు



పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్: పెండ్లిమర్రి మండలానికి నూతన ఎస్సై బాధ్యతలు చేపట్టిన మధుసూదన్ రెడ్డిని శనివారం మండల టీడీపీ అధ్యక్షుడు సంగటి గంగిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు, ఎస్సై మధుసూదన్ రెడ్డిని సన్మానించారు, ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ పెండ్లిమర్రి మండలంలో ఎస్సైకి తమ సంపూర్ణ సహకారం అందిస్తామని అన్నారు, మండలంలోని శాంతి భద్రతల పరిరక్షణ కోసం అందరూ కలసికట్టుగా పనిచేయాలనేది ఈ సమావేశం ప్రధాన ఉద్దేశ్యం అని తెలిపారు, ఈ కార్యక్రమంలో అరవేటి చంద్ర రెడ్డి, ఎగువపల్లి విశ్వనాథ్ రెడ్డి, విజయ సారధి రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, ఓబుల్ రెడ్డి, రఘునాథరెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, పవన్ కుమార్, శ్రీనాథ్ రెడ్డి, రామకృష్ణ, మల్లేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయ మహాశిల్పంపై దాడి చేయడం హేయమైన చర్య

**జడ్పిటిసి వైస్ ఎంపీపీ**




పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : విజయవాడలోని సామాజిక న్యాయ మహాశిల్పంపై దాడిని ఖండిస్తూ పోరుమామిళ్ల పట్టణంలో వైస్ ఎంపీపీ సీ. భాష, జెడ్పిటిసి ముత్యాల ప్రసాద్, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాశ్ రెడ్డిలు అంబేద్కర్ సర్కిల్ లోని విగ్రహానికి పాలాభిషేకం, పూలమాల వేసి నివాళులు అర్పించి అనంతరం శాంతి యుత నిరసన వ్యక్తం చేయడం జరిగింది. గత ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గారు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన సామాజిక న్యాయ మహా శిల్పంపై పచ్చమూకల దాడి హేయమైన చర్య అని ధ్వజం ఎత్తారు.. ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వానికి చెందిన దర్యాప్తు సంస్థలతో సమగ్ర విచారణ చేయించి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాజీవ్ భాష, ఉప సర్పంచ్ రుద్రవరం ప్రసాద్, మాజీ ఉపసర్పంచ్ రాళ్లపల్లి నరసింహులు, ఎంపీటీసీ మహబూబ్ పీర, వార్డు నెంబర్ సురేష్ మణి, దళిత నాయకులు మరియు రవి చంద్రారెడ్డి పలు ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు .

## శిలాఫలకాన్ని ధ్వంసం చేయడం పిరికిపంద చర్య

**స్టూడెంట్ ప్రొటెక్షన్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు పైడిపల్లి కిషోర్**



పులివెందుల రూరల్ మేజర్‌న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ దేశాల మేధావి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ శిలాఫలకాన్ని ధ్వంసం చేయడం పిరికిపంద చర్య అని స్టూడెంట్ ప్రొటెక్షన్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు పైడిపల్లి కిషోర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన రాసిన రాజ్యాంగంతో అనేకమంది రాజకీయ పదవులు పొందిఉన్నారని ఇందిరా ప్రియదర్శిని మాజీ ప్రధాని ఒకానొక సందర్భంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే నన్ను ప్రధాని పీఠంపై కూర్చోబెట్టిందని ఆ సందర్భంలో తెలియజేశారని 16 డిగ్రీలు సింగిల్ పేపర్ కి పీహెచ్డీ అవార్డు పొందిన మహనీయులు బాబా సాహెబ్‌ని ప్రతి ఒక్కరూ తెలుసుకొని ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయకూడదని, ప్రభుత్వాలు వస్తూ ఉంటాయి పోతూ ఉంటాయి రాజ్యాంగం రచించిన వారిని ప్రతి పౌరుడు ఆయన సిద్ధాంతాలను అడుగుజాడలను ఆదర్శంగా తీసుకోవాలని, అంతేకాక భారత రాజ్యాంగం సృష్టికర్త భారతదేశ సాంఘిక సంస్కరణల కార్యరంగంలో, రాజకీయాలలో, ప్రభుత్వ అధికార వ్యవస్థలలో, ఎన్నో కొత్త చట్టాలను, ప్రజాస్వామిక విలువలను, నూతన భావాలను, ప్రవేశపెట్టిన మహోన్నత ప్రజాస్వామికవాది డాక్టర్ బాబాసాహెబ్ చరిత్రపై చెరగని సంతకం అని పైడిపల్లి కొనియాడారు. ఇకనైనా అటువంటి విధ్వంసక సంఘటనలకు పాల్పడకుండా మేధావులను స్వతంత్ర సమరయోధులను దర్శన్ గా తీసుకొని వారిని గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందని పైడిపల్లి కిషోర్ తెలియజేశారు.

## విద్యార్థులకు క్రమశిక్షణ అవసరం

(మొదటి పేజీ తరువాయి)

ఇస్తానని చెప్పానని ప్రస్తుతం ఆ మొత్తాన్నీ రెండు లక్షలు చేసి అందిస్తానని అన్నారు. విద్యార్థులు దేశాభివృద్ధికి పనికి వచ్చే శక్తులుగా ఉండాలని,ఇప్పుడు మేము వేసే ప్రతి విత్తనం భవిష్యత్ లో మీ కోసమే అన్నారు.ప్రముఖ తెలుగుదేశం నాయకులు మెట్టుపల్లె రామచంద్రా రెడ్డి మాట్లాడుతూ తాను,మాజీ బిజెపి జిల్లా అధ్యక్షుడు ఎల్లారెడ్డి సహా విద్యార్థులము అని,పాఠశాల మరియు విద్యార్థుల వికాసం,క్రీడల కోసం ఒక ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని,అందులో మొదట ఉపాధ్యాయులకు క్రీడల పట్ల తర్ఫీ దు ఇచ్చి ఆ తరువాత విద్యార్థులను క్రీడల్లో రాణించేలా చేసే ప్రణాళిక చేస్తున్నామని అందుకు కావల్సిన సహాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో జోనల్ స్థాయి విద్యార్థులు,ఉపాధ్యాయులు,సరస్వతి విద్యాపీఠం సంస్థవారు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలి

**ఎస్‌టియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు**




పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : దేశాభివృద్ధిలో కీలకమైన ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసే దిశగా నూతన ప్రభుత్వం చర్యలు చేపట్టాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు.ఇలియాస్ భాష ,ఎన్.సంగమేశ్వరరెడ్డిలు కోరారు. శనివారం పోరుమామిళ్లలోని ఎస్టీయు భవన్ నందు రీజనల్ కన్వీనర్ వి.వి.క్రిష్టారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన రీజనల్ కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న ఇలియాస్ భాష, సంగమేశ్వరరెడ్డిలు మాట్లాడుతూ,అత్యంత ప్రాధాన్యత కలిగిన విద్యారంగంలో సంస్కరణలు చేపట్టేటపుడు ఉపాధ్యాయ సంఘాలతో, మేధావులతో చర్చించి నిర్ణయాలు తీసుకోవాలన్నారు. ఏ విధమైన చర్చలు లేకుండా చేపట్టిన పాఠశాలల విలీనప్రక్రియ వికటించి,ఈరోజు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల మనుగడకు ప్రశ్నార్ధకంగా మారిందన్నారు. వెంటనే జి.వో. నెంబరు 117ను రద్దుచేసి ,ప్రభుత్వప్రాథమిక పాఠశాలలను బ్రతికించాలన్నారు. ఇటీవల రాష్ట్రకమిటీ కన్వీనర్లుగా,కోకన్వీనర్లుగా మరియు జిల్లాకమిటీ కన్వీనర్లుగా, కోకన్వీనర్లుగా నియమితులైన యు.సుబ్రమణ్యం, ఎం.రామక్రిష్టారెడ్డి, పి.జె.పి.కవిత, పి.సౌజన్య, ఆర్.గురయ్య, కె.వి.సత్యనారాయణ, ఎస్.అబ్దుల్ హుసేన్, ఎన్.శివారెడ్డి, ఎం.రాజగోపాల్,జి.రమణారెడ్డి,ఇ.ఆనంద్ తదితరులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రకౌన్సిలర్ చంద్రహాసరెడ్డి, సీనియర్ నాయకులు బాలరాజు,వాకా చంద్రశేఖర్, సుబ్బారెడ్డి, రాధాక్రిష్ణమూర్తి, జిల్లాకార్యవర్గసభ్యులు శేఖర్ బాబు, మండల శాఖల ప్రధానబాధ్యులు వెంకటరెడ్డి, జయరామిరెడ్డి తదితర మండల కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందిద్దాం

### ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పిలుపు



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : పచ్చదనంతోనే ఆరోగ్యానికి భద్రత లభిస్తుందని కావున ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని ఎమ్మెల్యే షాజహాన్ బాషా పిలుపునిచ్చారు.శనివారం మదనపల్లి పట్టణం వీవర్స్ కాలనీ నందు మున్సిపల్ కమిషనర్ ప్రమీల ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటి వాటిని జాగ్రత్తగా కాపాడుకోవాలన్నారు.కాలుష్యం పెరిగితే మానవ మనుగడకే ప్రమాదకర మన్నారు. కావున స్వచ్ఛమైన ఆక్సిజన్ కావాలంటే,వాయు,శబ్ద కాలుష్యం తగ్గాలంటే అది కేవలం పచ్చదనంతోనే సాధ్యమని సూచించారు.పట్టణీకరణ పెరిగిపోతున్న తరుణంలో పచ్చదనం హరించుకోవడం,కాలుష్యం పెరిగడం వల్ల ప్రాణ వాయువు కొరత ఏర్పడుతొందని అందుకు ఢిల్లీ పరిస్థితులే అద్దం పడుతున్నాయని సూచించారు.కావున మొక్కలు నాటడంతోపాటు చెట్లను సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మునిసి పల్ కమిషనర్ కె.ప్రమీల,జనసేన నాయకురాలు దారం అనిత, చేనేత విభాగం రాష్ట్ర నాయకులు బొమ్మిశెట్టి పురుషోత్తం, మోడెం సిద్ధప్ప, కమలామత్రి కృష్ణ,నాగూర్ వలి,నవీన్ చౌదరి,రామిశెట్టి నీలకంఠ, బండిపవన్ కుమార్, జెసిబి వేణు, వేమయ్య,పూలకుంట్ల హరి, మంజు పాల్గొన్నారు

## పంద్రాగష్టు వేడుకలకు మిట్స్ విద్యార్థిని ఎంపిక



కురబలకోట,మేజర్ న్యూస్ : మండలంలోని అంగళ్లు వద్ద గల మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల నందు బి.టెక్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్) మూడవ సంవత్సరము చదువుతున్న లోహితారెడ్డి విజయవాడలో జరుగు స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఎంపికయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు.ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ ఈ ఎంపిక ప్రక్రియ కఠినమైందని, క్యాడెట్‌లు వారి శారీరక దృఢత్వం, డ్రిల్ నైపుణ్యం,నాయకత్వ లక్షణాలు మరియు ఎన్.సీ.సీ కార్యకలాపాలలో మొత్తం పనితీరుతో సహా వివిధ అంశాలపై మూల్యాంకనం చేసి ఎంపిక చేసినట్లు ఆయన అన్నారు.రాష్ట్రస్థాయిలో జరిగే ఈ వేడుకలలో క్యాడెట్ ప్రతిష్టాత్మక ఈవెంట్‌లో వారి సంస్థ మరియు ప్రాంతానికి ప్రాతినిధ్యం వహిస్తారని,వారి అంకితభావం,క్రమశిక్షణ దేశభక్తిని ప్రదర్శిస్తారని ఆయన అన్నారు. ఎంపికయిన విద్యార్థినిని కరెస్పాండంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, ఎన్.సి.సి లెఫ్టినెంట్ డాక్టర్ నవీన్ కుమార్ అభినందనలు తెలియజేశారు.

## కలెక్టర్‌ను కలిసిన తెలుగుదేశం నేతలు



సిద్ధవటం మేజర్ న్యూస్ సిద్ధవటం మండలం తెలుగుదేశం పార్టీ నేతలు బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళిని కలెక్టర్ క్యాంపు కార్యాలయం నందు సాల్వాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేశారు ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వాహణ కార్యదర్శి కాడే శ్రీనివాసులు నాయుడు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పెద్దపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ ప్రతినిధి తుర్ర ప్రతాప్ నాయుడు పాల్గొన్నారు.

# డిగ్రీ కాలేజీకి నోచని పుల్లంపేట

## కేవలం ఓటు బ్యాంకుగా పరిగణిస్తున్న ప్రజాప్రతినిధులు

## నోరు మెదపని మండల నాయకులు

పుల్లంపేట, మేజర్ న్యూస్‌బీ పైన పటారంలోన లొటారం అనే సామెతకు అచ్చు గుద్దినట్లు సరిపోయే మండలం ఏదైనా ఉంది అంటే అది పుల్లంపేట మండలమే. రాజకీయంగా రైల్వే కోడూరు నియోజకవర్గంలో అత్యంత కీలక మండలం అయినా పుల్లంపేటను అభివృద్ధి పరీక్ష ఎందుకు మాత్రం నాయకులకు మనసు రావడం లేదు. అనేక ప్రభుత్వాలు ఇక్కడ ఓట్లు వేయించుకొని పెత్తనం చెలాయించాయి కానీ ప్రజలకు కావాల్సిన అవసరాలు తీర్చడంలో పూర్తిగా విఫలమయ్యారు. ఇందులో ముఖ్యంగా ఒకప్పుడు ఒక వెలుగు వెలిగిన డిగ్రీ కాలేజ్ మూతపడటంతో ఆ కాలేజీ స్థానంలో కొత్తగా డిగ్రీ కాలేజ్ ఏర్పాటు గానీ, ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఏర్పాటు గానీ లేకపోవడం చూస్తుంటే, ఇక్కడి విద్యార్థులకు ఇతర ప్రాంతాలకు వెళ్లి చదువుకుంటూ అవస్థలు పడుతుంటే చూడాలని ఇక్కడి నాయకులకు ఉందేమో అని అనుమానాలు కలుగుతున్నాయి. గతంలో టిడిపి, వైసిపి ప్రభుత్వాలు తోపాటు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కూడా ఈ మండలంలో మాత్రం అభివృద్ధిని దూరంగానే పెడుతున్నారు. మరి ఇక్కడి విద్యార్థులు చదువు కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లి చదువుకోవాల్సి వస్తున్న పరిస్థితిని చూసి నవ్వాలో ఏడవాలో అర్థం కాని పరిస్థితి. పేరుకు పెద్దపెద్ద నాయకులు ఉన్నారని, రాష్ట్రంలోని అధినేతల దగ్గర తమకు పలుకుబడి ఉందని గొప్పలు చెప్పుకోవడం తప్పితే పుల్లంపేట మండలంలో ప్రజలకు , విద్యార్థులకు కావాల్సిన కనీస విషయాలను కూడా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. ఇక ప్రయాణికుల వసతులు, రైల్వే స్టాపింగులు, బజారులో ట్రాఫిక్ నియంత్రణ ఇలాంటివి ఇంకా చెప్పుకుంటూ పోతే పుల్లంపేట మండల కేంద్రం కంటే మారుమూల గ్రామాలు చాలా బాగుంటాయి. మరి ఖద్దర్ చొక్కా లేసుకొని కాస్ట్లీ కార్లలో తిరిగే నాయకులారా ఒక్కసారి మనం మన మండలానికి ఏం చేశాం, రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఇతర మండలాలతో పోలిస్తే మనం ఇందులో వెనుకబడి ఉన్నాం, ఎందుకు వెనుకబడి ఉన్నాం అనే విషయాన్ని ఒక్కసారి బేరీజు




వేసుకొని ఇప్పటికైనా పుల్లపేట మండలంలో డిగ్రీ కాలేజ్ ను ఏర్పాటు చేసి విద్యార్థులకు తిప్పలు తప్పేలా చూడాలని పలువురు కోరుతున్నారు. మరి మేము ఎన్నికల సమయం అప్పుడు మాత్రమే కనిపిస్తాం, మిగిలిన సమయాలలో ఎవరు ఎలా చచ్చిన మాకు అక్కర్లేదంటే మాత్రం భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవు. వారి హయాంలో చేయలేదు మా హయాంలో ఎందుకు చేయాలి అనే ఉద్దేశంలో ప్రభుత్వాలు ఉంటే మాత్రం ఎప్పటికీ పుల్లంపేట మండలంలో మాత్రం అభివృద్ధి కనిపించే అవకాశాలే లేవు. ఇప్పటికైనా ఇక్కడి నాయకులు ఇక్కడి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

## బాధితులకు న్యాయం చేస్తాం

### రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్



రైల్వేకోడూరు, మేజర్ న్యూస షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదం సంభవించి నష్టపోయిన దుకాణ యజమానులకు న్యాయం చేసేలా చూస్తామని రైల్వే కోడూరు ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ తెలియజేశారు. శనివారం రైల్వే కోడూరు పట్టణంలోని ప్రమాదవశాత్తు అర్ధరాత్రి సమయంలో శవాకుల సిద్దయ్య టిఫిన్ సెంటర్,చంగయ్య కూల్ డ్రింక్ షాప్, సంజీవరెడ్డి కూల్ డ్రింక్ షాప్ షార్ట్ సర్క్యూట్ జరిగి మూడు షాపులలో బియ్యపు మూటలు, సిలిండర్లో, ఫ్రిడ్జలు , గ్రైండర్లు,కూల్ డ్రింక్స్, మోటర్లు, పలు వస్తువులు కాలిపోగా ఈ విషయం తెలిసిన వెంటనే అక్కడికి చేరుకున్న రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ మూడు షాపులను ను పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, పి.ఎ. రెడ్డయ్య, బితాతంశెట్టి నాగేంద్ర , పిసిఎన్ బ్రదర్స్,జోగి నేని మనీ, వరుకుట్టి నాగరాజు, గిద్దలూరు భాను, చలపతి, శంకర్ రాయల్, అరవింద్, ఉంగరాల చిన్న, రాకేష్, షేక్ గౌస్, మధు, వెంగయ్య, ప్రేమ్, ఎన్ రామయ్య, నాని, షేక్ అమ్మత్ పాల్గొన్నారు.

## సోమవారం నుండి సర్పంచులు, కార్యదర్శులకు శిక్షణ

రామాపురం మేజర్ న్యూస్: మండలం లోని సర్పంచ్ లకు పంచాయతీ సెక్రటరీలకు ఈ నెల 12,13,14 తేదీలలో అనగా సోమవారం, మంగళవారం, బుధవారం రోజులలో మండల ఎంపీడీఓ ఆఫీస్ నందు గ్రామ పంచాయతీల పరిపాలన మరియు అభివృద్ధి కార్యక్రమాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించబడునని 13 గ్రామ పంచాయతీలోని సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు హాజరు కావాలని ఎంపీడీవో ప్రభాకర్ కోరారు.

## ఎమ్మెల్సీ హరిప్రసాద్‌ను కలిసిన రామ శ్రీనివాస్



సుండుపల్లె మేజర్ న్యూస్ మంగళగిరి జనసేన రాష్ట్ర కేంద్ర కార్యా లయంలో రాజంపేట అసెంబ్లీ పార్లమెంట్ నియోజకవర్గ జనసేనపార్టీ నాయ కులు రామ శ్రీనివాస్ గారు ఇటీవల కాలంలో జనసేన అధ్యక్షులు వారికి రాజకీయ కార్యదర్శి నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్‌ని మర్యాద పూర్వకంగా కలిసి హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కొన్ని విషయాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. రాజకీయ పరంగా ఇరువురు నేతలు పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించుకున్నారు.ఈ సందర్భంగా రామశ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యం దిశగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీరాజ్ వ్యవస్థ గ్రామ పంచాయతీలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు కోసం నిధులను భారీగా పెంచి, ఘనంగా వేడుకలు నిర్వహించనున్న ఎన్డియే కూటమి ప్రభుత్వం. ఈ మేరకు ఆదేశాలు జారీ చేసిన గౌరవ ఉప ముఖ్యమంత్రి పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ కి ప్రజలందరి తరపున ధన్యవాదాలు తెలిపారు. గ్రామ పంచాయతీలలో స్వతంత్ర దినోత్సవం రోజున ప్రతి ఒక్క సర్పంచ్ తలెత్తుకొని గౌరవంగా జెండా వందనం చేసే రోజులు వచ్చాయని హర్షం వ్యక్తం చేశారు.

## ప్రశాంతంగా విద్యా కమిటీ చైర్మన్‌ల ఎంపిక

ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: బొమ్మ వరం జడ్పీహెచ్ హై స్కూల్ విద్యాశాఖ కమిటీ చైర్మన్గా చక్రవర్తుల సుబ్రహ్మణ్యం రాజు ఎంపీపీ స్కూల్ విద్యా కమిటీ చైర్మన్గా సేకునాల పార్వతి ఎన్నుకున్నట్లు టిడిపి యువ నాయకులు గడ్డం చెంగల్ రాజు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉమ్మ్రాజు పిచ్చిరాజు బిజెపి నాయకులు గడ్డం చంగల్ రాజు ఉమ్మ్రాజు సుబ్రహ్మణ్యం రాజు చేచెర్ల శంకర్రాజు పాల్గొన్నారు ఈ సందర్భంగా చైర్మన్గా ఎంపికైన వారికి శుభాకాంక్షలు తెలియజేసి పాఠశాల అభివృద్ధికి దోహదపడాలని టిడిపి యువ నాయకులు గడ్డం చెంగల్ రాజు కమిటీ చైర్మన్లకి సూచించారు.

# భక్తులకు అన్నదానం



చక్రాయపేట మేజర్ న్యూస్ : శ్రావణమాసంలో ఆంధ్ర అయోధ్య దశ రథ మహారాజు స్వామి దేవస్థానం నందు అన్నదానం కడప జిల్లా చక్రా యపేట మండలం రాయచోటి వేంపల్లి మెయిన్ రోడ్డు దేవరగుట్టపల్లి నాగులగుట్టపల్లి మధ్యలోత్రేత యుగంలో వెలసిన భగవంతుడైన శ్రీరామ చంద్రుని తల్లిదండ్రులు కౌసల్య సుమిత్ర కైకేయి శ్రీ దశరథ మహారాజు దేవస్థానం నందు శ్రావణమాసంలో అన్నదానం చేసిన వారికి సిరిసంపదలు కలుగుతాయని పెద్దలు తెలిపారు. గండి పోయే భక్తులందరూ అన్ని దానా ల కన్నా అన్నదానం మిన్న గత నాలుగు సంవత్సరాల నుంచి ప్రతి శనివా రం అన్నదానం జరుగుతుంది ఈ కార్యక్రమానికి స్వామివారి అన్న ప్రసా దం దాత మేడిశెట్టి చిన్న వెంకటసుబ్బయ్య కుమారులు వెంకట సుబ్బయ్య చిన్న వెంకటసుబ్బయ్య రామాంజులు వారి కుటుంబ సభ్యులు ధర్మకర్త మరియు భక్తులందరూ పాల్గొన్నారు ఈ కార్యక్రమాలని దశరథ మహా రా జు స్వామి ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుగుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు రాజ్యాంగ విరుద్ధం

### ఏపి లీగల్ సెల్ చైర్మన్ వై రమేష్ బాబు



కడప సిటి, మేజర్‌న్యూస్ : ఎస్సీ ఎస్టీ వర్గీక రణ పై ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగ విరుద్ధమని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఆర్పీఐ ఏపి లీగల్ సెల్ చైర్మన్ వై. రమేష్ బాబు పేర్కొన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏడు మంది సుప్రీం కోర్టు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనం తీర్పు కుట్ర పూరితంగా ఉందని చెప్పారు. ఎస్సీ ఎస్టీ కులాలకు రాజ్యాంగం ప్రకారం క్రిమీలేయ ర్ వర్తించదన్నారు ఈ కులాల రిజర్వేషన్లు రాజ్యాంగంలోని 17 వ అధికరణ ప్రకారం అంటరాని తనం ఆధారితంగా విద్యా, ఉద్యోగాల్లో అవకాశాలను నివారించడమే అవుతుందని చెప్పారు అందుకే ఎస్సీ ఎస్టీ లకు రాజ్యాంగంలో పొందుపరిచిన 15,16 అధికరణల ద్వారా ఆయా రంగాలలో ప్రభుత్వ ఉద్యోగం పొందుతారని అన్నారు రాష్ట్రపతి జారీచేసిన జాబితా ప్రకారం రాజ్యాంగం లోని 341,342 అధికరణల ద్వారా ఆయా కులాల ఎస్సీ ఎస్టీ జాబితా రాజ్యాంగం లోని 366(24,25) నిర్వంచించిన ప్రకారం రాష్ట్రపతి జాబితా రూపొందించ బడుతుందన్నారు. ఇది కేవలం తమ రాజకీయ ప్రయోజనాలను కోసం దళితుల మధ్య చిచ్చు పెట్టి ఓ వర్గాన్ని తమ ఓటు బ్యాంకుగా ఉపయోగిం చుకొనేందుకు చేసే కుట్రగా అభివర్ణించారు.

## పరవళ్ళు తొక్కుతున్న కుందూ

### రాజోలి ఆనకట్ట నుండి 13,308 క్యూసెక్కుల నది ప్రవాహం



రాజుపాళెం,మేజర్‌న్యూస్ :ఈ ప్రాంతంలోని కుందూనది నీటి ప్రవా హంతో పరవళ్ళు తొక్కుతోంది. జిల్లా సరిహద్దులోని రాజోలు ఆనకట్ట నుండి శనివారం 13,308 వేల క్యూసెక్కులు నీరు నదిలో ప్రవహిస్తున్నట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు. కెసి ప్రధాన కాలువకు 770, చాపాడు కెసికాలువకు 70 క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోంది.నంద్యాల జిల్లాలోని బానకచర్ల రెగ్యు లేటర్ నుంచి నిప్పుల వాగు సంత జుట్టురు పికప్ ఆనకట్ట నుంచి కుందూనది అక్కడే ఉన్న కెసి కాలువకు సమృద్ధిగా నీటి ప్రవాహం ఉంది. వాడికి తోడు అడపాదపగా కురుస్తున్న వర్షాలకు కుందూ నదిలో అనుకున్న మేరకన్నా నీటి ప్రవాహం ఉంది.నది పరివాహక గ్రామాల రైతులు ఇప్పటికే వరి నాట్లు వేశా రు. ఇంకా కొంతమంది రైతులు వరి పంట సాగు చేసేందుకు సన్నద్ధంలో ఉన్నారు. నదిలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటంతో కుందూ పరివాహక,కె కసి కాలువ రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక చికిత్సలు



కలసపాడుమేజర్ న్యూస్ : కలసపాడు మండలంలో ప్రతినెల 9 , 10 ,తేదీలలో గైనకాలజిస్ట్ డాక్టర్ కల్లూరి, అఖిల ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు ఉచిత స్కానింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు కలసపాడు మండల ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్, శైలజ అన్నారు. శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి మాతృత్వ శిశు సంక్షేమ పథకం కింద, ఏర్పాటు చేసిన స్త్రీల ప్రత్యేక స్కానింగ్ పరీక్షలు మొదటిరోజు 35 మంది రెండవ రోజు సుమారు 50 మందికి పైగా పరీక్షలు చేయించుకున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని మండలంలో ఉన్న 246 మంది గర్భిణీ స్త్రీలు సద్వినియోగం చేసుకుంటారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి ,సాయి తేజ, సి హెచ్ ఓ దుర్గ, ఎం పి హెచ్ ఓ, ఖాదర్ బాషా, లింగారెడ్డి పల్లె కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ (సి హెచ్ ఓ)శ్రీను, ఏఎన్ఎం, అరుణ కుమారి , ఎన్. అరుణ కుమారి, స్టాఫ్ నర్స్ మాధవి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణ మాసం మొదటి శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: శ్రావణ మాసం తొలి శనివారం సందర్భంగా పట్టణంలోని హనుమంతుల వారి ఆల యాలలో, వైష్ణవాలయాలలో స్వామివార్లకు విశేష పూజలు నిర్వహించారు. పట్టణంలోని బొల్లవరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో, పాత మార్కెట్ లోని శ్రీ లలితా దేవి, రతనాల వెంకటేశ్వర స్వామి (అన్నా చెల్లెలు) ఆల యంలో, శ్రీ మహాలక్ష్మి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి వారి ఆలయంలో, స్థానిక పాతమార్కెట్లో లోని ఆంజనేయస్వామి ఆల యంలో, బుడ్డాయపల్లె హనుమంతుల వారి విగ్రహం వద్ద, వివిధ ప్రాంతాల లోని హనుమంతుల వారి ఆలయాలలో వేకువజామున స్వామివారి మూల విరాటు పంచామృతాభిషేకం కుంకుమార్చనలు నిర్వహించి ప్రత్యేకంగా తమ ల పాకులు, వడమాల, వివిధ రకాల పూలతో గజమాలలతో అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించేందుకు ఉదయం నుంచి బారు లు తీరారు. కాయాకర్పూరాలను సమర్పించి భక్తిశ్రద్ధలతో పూజించారు. ఆల య నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలను అందచేశారు.

## కొండ గోపాల స్వామి సేవలో పోతిరెడ్డి రెడ్డయ్య



అట్లూరు, మేజర్‌న్యూస్: అ ట్లూరు మండలం లంకమల అభ యారణ్యం లోని గోపాల స్వామి కొండలో శ్రావణమాస వారోత్స వాలు శనివారం నుండి వైభవంగా ప్రారంభమయ్యాయి శ్రావణమా సంలో గోపాల స్వామి కొండలో నాలుగు శనివారాలు ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తారు శ్రావణ మాసం తొలి శనివారం సంద ర్భంగా గోపాలస్వామి కొండ ఆల య ధర్మకర్త బోవిళ్ళ నందగోపాల్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు అమ ర్నాథ్ రెడ్డిల ఆహ్వానం మేరకు అట్లూరు మండల ఎంపీపీ ఇంచార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య పాలకొండు రాజశేఖర్ రెడ్డి లు శుక్రవారం రాత్రి గోపాల స్వామి కొండ ఆలయం కు వెళ్లి రాత్రి అక్కడే బస చేసి శనివారం ఉదయం ఆలయం లో గోపాల స్వామిని దర్శించుకున్నారు అనంతరం అట్లూరు మండల ప్రజలు సురక్షితంగా ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తిశ్రద్ధలతో స్వామి వారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు ఆలయ అర్చకులు వేద మంత్రో చ్ఛరణలతో వారిని ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను అందజేశారు కొండ గోపాల స్వామి దేవాలయం అభివృద్ధికి రెడ్డయ్య 10,116 రూపాయలు నగదు ను విరాళంగా అందించారు అర్చకులు రెడ్డయ్యను ఘనంగా అభినందించా రు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొల్లు వెంకటసుబ్బారెడ్డి, ఉపతి సుబ్బిరెడ్డి, శివారెడ్డి, రాజారెడ్డి ,పరశురాముడు, వేణు,ఎల్లయ్య, రాజా కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు

# ప్రధానమంత్రిసురక్షిత మాతృత్వ అభియాన్ పై అవగాహన కార్యక్రమం



తొండూరు మేజర్‌న్యూస్ : తొండూరు లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో శనివారం ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ అనే కార్యక్రమం ద్వారా డాక్టర్ రేష్మా గర్భవతులకు ప్రత్యేక గర్భస్థ పరీక్షలు నిర్వహించారు . ఈ కార్యక్రమం లో 26 మంది గర్భవతులకు రక్తపోటు, మధుమేహ, హిమోగ్లోబిన్ పరీక్షలు చేసి రక్తహీనత కల్గిన వారికి ఐరన్ సుక్రోజ్ ఇచ్చారు అలాగే రక్తహీనత నివారణ మార్గాలు,ఆసుపత్రుల ప్రసవాల ప్రాధాన్యత అవ గాహన మల్లయ్య హెల్త్ ఎడ్యుకేటర్ ఆరోగ్య విద్య ద్వారా తెలియజేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యందు సాధారణ కాన్పులు చేయబడతామని కావున ఆశాలు ఏఎన్ఎంలు సాధారణ కాన్పుల కొరకు కేసులను ఆసుపత్రికి పంపించాలని డాక్టర్ రేష్మా తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ మల్లయ్య హెల్త్ సూపర్ వైజర్ శశికళ ల్యాబ్ టెక్నీషియన్ కుమారి ఫార్మసిస్ట్ ఓబులేసు స్టాఫ్ నర్సు అనూష ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## పేల్లేటి కులశేఖర్ మృతి బాధాకరం

### అద్యక్షులు దాసరి సుధాకర్

కడప సిటి మేజర్ న్యూస్: ప్రముఖ పౌరాణిక సాంఘిక నాటక రచయిత పల్లేటి లక్ష్మీ కులశేఖర్ మృతి బాధాకరమని శ్రీ నవోదయ సాంస్కృతిక కళా మండలి అధ్యక్షులు దాసరి సుధాకర్ శనివారం శ్రద్ధాంజలి ఘటించారు ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో జన్మించి, పెద్దగా చదవకపోయినా. పౌరాణిక నాటకం, సాంఘిక నాటకాల రచనల పట్ల ఎంతో ఆసక్తితో ఎన్నో పౌరాణిక నాటకాలు సాంఘిక నాటకాలు రాసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని నాటక సమాజాలకు ఎనలేని సేవలందిచారని చెప్పారు. పల్లేటి మొదట కడప సవేరా ఆర్ట్స్ కు ఎన్నో పారాణిక నాటకాలు రచించి దర్శకత్వం వహించి నంది అవార్డులను అందుకున్నారని కొనియాడారు కడప సర్వోదయ ఆర్ట్స్ కు పౌరాణిక నాటకాలు రచించారని తెలిపారు ఆయన ఆత్మకు శాంతి కలగాలని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు ఇందులో ఆర్మోనిస్టు సుబ్బరాయుడు, జై భీమ్ మాల మహా సేన సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## 16న వారధి కార్యక్రమానికి శ్రీకారం

### బిజెపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్




రాయచోటి, మేజర్‌న్యూస్: బీజేపీ కార్యకర్తలు, ప్రజల సమస్యల పరిష్కారం కోసం బిజెపి రాష్ట్ర అధినాయకత్వం ఈ నెల 16న వారధి అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నట్లు బిజెపి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ అన్నారు. అన్నమయ్య జిల్లా రాయచోటిలోనీ పాలగిరి శ్రీనివాసరాజు స్వగృహంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడంతో ప్రజలు, పార్టీ శ్రేణుల సమస్యలను పరిష్కరించేందుకు బిజెపి రాష్ట్ర అధినాయకత్వం వారధి అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరుగుతుందన్నారు. విజయవాడలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ, రాష్ట్ర మంత్రి సత్యకుమార్, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, ఎంపీ సీఎం రమేష్ తోపాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, బీజేపీ కీలక నేతలు అందుబాటులో ఉంటూ వారి వద్ద నుండి వినతులను స్వీకరిస్తారన్నారు. పార్టీ శ్రేణులు, ప్రజల నుంచి ఫిర్యాదులు తీసుకునేందుకు బీజేపీ మొదటిసారిగా వారధి అనే కార్యక్రమాన్ని తీసుకురావడం శుభపరిణామం అన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు, బిజెపి శ్రేణులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ పాలగిరి శ్రీనివాసరాజు, బిజెపి నాయకులు మహేష్ రాజు, నిర్మల్ కుమార్, షబ్బీర్ లు పాల్గొన్నారు.

# అంబరాన్నంటేలా స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు

## సమిష్టిగా జయప్రదం చేద్దామని ఎమ్మెల్యే షాజహాన్ బాషా పిలుపు



మదనపల్లె, మేజర్ న్యూస్ : సమాజానికి మదనపల్లి నియోజకవర్గం నుంచి మంచి సందేశం ఇచ్చేవిధంగా మదనపల్లెలో ఘనంగా ముందస్తు స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరుగుతోందని ఎమ్మెల్యే షాజహాన్ బాషా ప్రకటించారు. శనివారం స్థానిక జ్ఞానాంబిక డిగ్రీ కళాశాల నందు విద్యాసంస్థల అధినేత రాటకొండ గురుప్రసాద్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా అధ్యక్షతన 77వ స్వాతంత్ర దినోత్సవ ముందస్తు సంబరాల గురించి ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు,జూనియర్ డిగ్రీ కళాశాలలు,ఇంజనీరింగ్ కళాశాల ప్రతినిధులతోనూ ప్రజాసంఘాలతోనూ ప్రభుత్వ అధికారులతోనూ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల 12వ తేది నుండి 14 వ తేది వరకు జరిగే ఈ వేడుకల్లో ప్రయివేటు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, ఇంజనీరింగ్ కళాశాలలు క్రియాశీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఏ విషయంలోను రాజీపడకుండా, ఎక్కడ సమస్య రాకుండా అందరూ సమన్వయం చేసుకొంటూ జయప్రదం చేయాలని కోరారు. మూడు రోజుల పాటు జరిగే వేడుకల్లో ప్రతి పౌరుడు భాగస్వామం కావాలన్నారు. ఇందుకోసం వివిధ రకాల కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ వేడుకలకు జిల్లా కలెక్టర్, ఎస్పీతో మదనపల్లి పొరుగు నియోజకవర్గాల శాసనసభ్యులను ఆహ్వానించడం జరుగుతుందని తెలిపారు. ప్రత్యేక అతిథిగా టిటిడి ఆస్థాన గాయని శోభరాజ్ ని ఆహ్వానించడం జరిగిందని పేర్కొన్నారు. కాగా స్వాతంత్ర దినోత్సవ ముందస్తు సంబరాల్లో 12వ తేదీన కళాశాలల విద్యార్థులచే భారీ ప్రదర్శన, 13వ తేదిన ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులచే భారత స్వాతంత్ర పోరాటంలో అసువులు బాసిన అమరవీరుల చిత్రపటాలతో నినాదాలతో జాతీయ పతాకాన్ని చేతబట్టి,ప్రత్యేక డ్రెస్ కోడుతో భారీ ప్రదర్శన ఉంటుందన్నారు. 14వ తేదిన ఉదయం పొదుపు సంఘాల మహిళలతో కళాకారులు,వాయిద్య బృందాలతో, ఎన్జీవో సంఘాల ప్రతినిధులతో ప్రదర్శన కొనసాగుతుందని చెప్పారు. 14వ తేదీ రాత్రి 12.43 నిమిషాలకు స్వరాజ్యం ప్రకటించగా 12.45 గంటలకు జాతీయగీతంతో వేడుకలు ముగుస్తాయని పేర్కొన్నారు. రాటకొండ గురుప్రసాద్ మాట్లాడుతూ సాంస్కృతిక విద్యా వైద్య రంగాలలో మదనపల్లికి ఎంతో పేరు ప్రఖ్యాతులు ఉన్నాయని ముందస్తు స్వాతంత్ర దినోత్సవ సంబరాల సందేశాన్ని దేశానికి పంపడం కోసం మూడు రోజులుపాటు అన్ని సంస్థలు సంఘాలు కలసి వేడుకలు నిర్వహించు కోవడం జరుగుతోందన్నారు. డియస్పి డి.కొండయ్య నాయుడు మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవ ముందస్తు సంబరాల వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గ్రీన్ ఛానల్ ద్వారా ట్రాఫిక్ ను ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా పంపడం జరుగుతుందని ప్రకటించారు. అనంతరం విజయభారతి కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతు మాట్లాడుతూ ప్రైవేటు విద్యా సంస్థల ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ సంబరాలు దిగ్విజయంగా నిర్వహిస్తా మని ప్రకటించారు. కార్యక్రమంలో అప్పుస్మా జిల్లా అధ్యక్షులు రఘునాథరెడ్డి మరియు కమిటీ సభ్యులు,గౌతమ్ స్కూల్ కరెస్పాండెంట్ లక్ష్మి నారాయణ, నాదెళ్ల విద్యా సాగర్,భవాని ప్రసాద్,పోర్డ్ డైరెక్టర్ లలితమ్మ,వివిధ విద్యాసంస్థల ప్రతినిధులు ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపాల్స్,ఎంఈఓ ప్రభాకర్ రెడ్డి,ఎంపిడిఓ భాను ప్రసాద్,మునిసిపల్ కమిషనర్ కె.ప్రమీల,తహసీల్దార్ ఖాజా బీ,సీఐలు శేఖర్,చాంద్ బాషా,హెడ్ కానిస్టేబుల్ రామ్మూర్తి,వివిధ విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# స్కీమ్ వర్కర్లపై రాజకీయ వేధింపులను అరికట్టాలి

## ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ




మదనపల్లె, మేజర్ న్యూస్ : స్కీమ్ వర్కర్లపై రాజకీయ వేధింపులు ఆపాలని, అక్రమంగా తొలగించిన వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ తెలిపారు. శనివారం మదనపల్లి స్థానిక సంతగేటులోని ఏఐటీ యూసీ కార్యాలయంలో ఏఐటీయూసీ నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ అంగన్వాడీ,ఆశ,మధ్యాహ్న భోజన వంట కార్మికులు,స్కూల్ స్వీపర్లు తదితర కార్మికులపై గ్రామాలలో రాజకీయ వేధింపులకు పాల్పడుతున్నారని, రాజకీయ కక్షలతో అక్రమంగా తొలగిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కక్ష సాధింపు చర్యలు వుండవని,దౌర్జన్యాలు ఉండవని అసెంబ్లీ సాక్షిగా కూడా తెలిపారని, కార్మికులను తొలగించవద్దని అధికారులకు ఆదేశాలు పంపాలని డిమాండ్ చేశారు. ప్రజలకు వివిధ సేవలు అందిం చాల్సి నది ప్రభుత్వ యంత్రాంగం ఏపార్టీ అధికారంలో వున్నా ఈ యంత్రాం గం ద్వారానే ప్రజాపాలన అందుతుందని, చిరుద్యోగులను బెదరించడం, బలవం తాన రాజీనామాలు చేయించడం లాంటి సంఘటనలతో కొందరు ఆత్మహత్యే ధిక్కంటూ బోరున విలపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. అర కొర వేతనాలతో బతుకీడుస్తున్న చిరుద్యోగులకు ఈ మాత్రం ఉపాధి కూడా పోతే జీవించడమే కష్టమవుతుందన్నారు. చిరుద్యోగులైన స్కీమ్ వర్కర్లపై రాజకీయ వేధింపులు అరికట్టాలని, అక్రమంగా తొలగించిన వారిని విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమలరెడ్డెప్ప, మురళి చలపతి, కదిరెప్ప, రామచంద్ర, మల్లీ పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీలలో మౌలిక సదుపాయాలు కల్పన



మదనపల్లె,మేజర్ న్యూస్ : గ్రామ పంచాయతీల సమగ్రంగా అభివృద్ధి చెంది నప్పుడే ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పించ గలుగుతారని ఎమ్మెల్యే షాజహాన్ బాషా అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు రిఫ్రెషర్ శిక్షణ ముగింపు కార్యక్రమం శనివారం జరిగింది. ఎంపిడిఓ ఆధ్వర్యంలో జరిగిన ఈ ముగింపు కార్య క్రమాని ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మండలంలోని సర్పంచులు,గ్రామ పంచాయతీ కార్యదర్శులు పరిపాలనపైన, విధులు, బాధ్యతలపైన సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడుతాయిన్నారు. గ్రామాల్లో పారిశుద్యం,త్రాగునీరు,వీధిదీపాల అంశాలపై దృష్టి సారించా లన్నా రు. ప్రతీ గ్రామ పంచాయతీ కూడ ఆదర్శ వంతగా ప్రజల మన్ననలు అందుకొనే విధంగా తయారు కావాలని సూచించారు. ఇందుకోసం తమ వంతు సహాయ, సహకారాలు అందిస్తామని చెప్పారు. కార్యక్రమంలో మదనపల్లి ఎంపీడీవో భాను ప్రసాద్,వైస్ పిపి రమణ, డిఎల్పిఓ నాగరాజు, ఈఓపీఆర్డి దిలీప్ కుమార్, సర్పంచులు పాల్గొన్నారు.

# తహశీల్దారును సన్మానించిన తెలుగుదేశం నాయకులు



సుండుపల్లె మేజర్ న్యూస్ సుండుపల్లి మండల తాసిల్దార్ మిద్దె దైవా ధీనంను తెలుగుదేశం పార్టీ నాయకులు శనివారం టిడిపి మండల అధ్యక్షులు కల్లే రెడ్డప్ప ఆధ్వర్యంలో మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలసి సెలవా పూలమాలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు కల్లే.రెడ్డప్ప, సుండు పల్లి మండల ప్రధాన కార్యదర్శి రుద్రరాజు ప్రసాద్ రాజు,సుండుపల్లి మండల క్లస్టర్ ఇంచార్జ్ తాత నేని.శివకుమార్ నాయుడు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మాలే పాటి. శివరాం నాయుడు, సుండుపల్లి మండల తెలుగు దేశం పార్టీ ఎస్సీ అధ్యక్షులు దప్పేపల్లి. చంద్రమౌళి సుండుపల్లి మండల బీసీ నాయకులు బెల్లాల రమణయ్య, సుండుపల్లి మండల ఐటీడీపీ ఎల్వి.రమణ, సుండుపల్లి మండలం తెలుగు యువత నాయకులు మాలేపాటి సురేష్ నాయుడు, చంద్రమోహన్ బూత్ ఇన్చార్జ్ తనుకు. ఫణీంద్ర బూత్ ఇంచార్జ్ వెంకట రమణ, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# శ్రీ కోదండరామ స్వామికి ప్రత్యేక పూజలు



ఒంటిమిట్ట మేజర్ న్యూస్ రెండవ అయోధ్య ఆంధ్ర భద్రాచలం ఏకశిలానగరం ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో శనివారం సందర్భంగా టిటిడి పరిరక్షణలో ఆలయ అర్చకులు వేకువజామున కోదండ రామస్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ముందుగా ఆలయ పర్యవేక్షకులు స్వామివారి పూజా కార్యక్రమాలకు కావలసిన పూజా సామాగ్రిని తీసుకొని మేళతాళాలతో ఆలయ ప్రదక్షణ గావిస్తూ అంతరాలయంలోకి ప్రవేశించారు. అనంతరం అర్చక బృందం పాంచరాత్ర ఆగమం ప్రకారం వైష్ణవ సంప్రదాయ పద్ధతిలో శ్రీ సీతారామ లక్ష్మణ మూల విరాట్యులకు శ్రీ సూక్త, పురుష సూక్త, లక్ష్మీ సూక్త, విష్ణు సూక్త, మంత్ర పుష్ప ప్రకారంగా అత్యంత భక్తిశ్రద్ధలతో స్నపన కార్యక్రమాలు, పంచామృత అభిషేకాలు నిర్వహించి నూతన వస్త్రాలతో, పలు రకాలైన కనక భూషణ, పుష్ప తరువులతో అత్యంత శోభాయమానంగా అలంకరించి స్వామివారి దర్శనార్థం ఆలయానికి వచ్చిన భక్తులకు స్వామి వారి దర్శన భాగ్యాలు కల్పించారు. రెండవ శనివారం కావడం చేత పలు ప్రాంతాల నుంచి తండోపతండాలుగా భక్తులు ఆలయానికి వచ్చి అర్చకులు నిర్వహిస్తున్న స్వామివారి పూజా కార్యక్రమాల్లో పాల్గొని తనివి తీర తిలకించి వారి గోత్రనామాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించి మంత్ర ముగ్ధులయ్యారు. ఈసందర్భంగా ఆలయమంతా రామనామ సంకీర్తనలతో మార్మోగింది .అనంతరం భక్తుల సహాయ సహకారాలతో టీటీడీ వారు నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# మారెమ్మ తల్లికి, పూజలు అభిషేకాలు



సుండుపల్లె మేజర్ న్యూస్ మండల పరిధిలోని సొంతంవారిపల్లిలో నూతనంగా నిర్మించిన శ్రీ మారెమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భాగం గా శనివారం ఉదయం అభిషేకములు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఉదయం గణపతి పూజ కలిస పూజా గంగపూజ గోపూజ కార్యక్రమాలు నిర్వహించి నేడు ప్రధాన కలశ స్థాపన ప్రతిష్ట హొమం వేద పండితులతో నిర్వహిస్తారని తెలియజేశారు ఈ సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు

# అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం



సుండేపల్లి మేజర్ న్యూస్ సుండుపల్లి మండల పరిధిలోని సొంతం వారి పల్లె పంచాయతీ లోని గడ్డమీదపల్లెలో నూతన సీతారాముల దేవాలయంలో లెక్చరర్, డాక్టర్ రామాంజులు నాయుడు కృష్ణయ్య, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా శనివారం మధ్యా హ్నం ఎంతో ఇంత వైభవంగా వేదమంత్రాలు నడుమ వేద పండితులచే అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు మధ్యాహ్నం అన్నదాని కార్యక్రమాన్ని చేపట్టారు

# సబ్ కలెక్టర్ ఆన్ డ్యూటీ

- అన్ని శాఖలను చుట్టేస్తున్న లేడీ ఐఏఎస్
- నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలే
- విస్తృతంగా పర్యటిస్తున్న వైకోమ్ నదియా దేవి

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ రాజంపేట సబ్ డివిజన్‌కు కొత్తగా వచ్చిన సబ్ కలెక్టర్ డ్యూటీ ఎక్కారు. బాధ్యతలు చేపట్టిన మొదటి రోజు నుండి తన పని మొదలుపెట్టారు. మామూలుగా సబ్ కలెక్టర్ చాలావరకు రెవిన్యూ శాఖపైనే ఎక్కువ దృష్టి పెడతారు. అయితే కొత్తగా వచ్చిన లేడీ ఐఏఎస్ వైకొమ్ నదియా దేవి మాత్రం అన్ని డిపార్ట్మెంట్లను పరిశీలిస్తూ తగు సూచనలు





సలహాలు అందిస్తూ, నిర్లక్ష్యం వహిస్తే నిర్ధాక్షంగా చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా రాజంపేట డివిజన్లో గత కొంతకాలంగా జరిగిన భూ అక్రమాలపై దృష్టి సారిస్తూనే, పేదలకి అందుబాటులో ఉండే పథకాలపై ప్రత్యేక దృష్టి సారించారు. హౌసింగ్ పై సమీక్షిస్తూ హౌసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి పరిశీలించి అక్కడ నిర్లక్ష్యంగా వహిస్తున్న వారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, పేదలకు అందె వైద్యంపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన, నిర్లక్ష్యంగా పేదలకు సమాధానం చెప్పిన, వైద్యం పేదలకు అందకపోయినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇలా ఒకటి కాదు రెండు కాదు ఇటీవల మున్సిపల్ కమిషనర్ దగ్గర జరిగిన సంఘటన కూడా చాలా సీరియస్‌గా తీసుకొని ముందుకు వెళ్తున్నారు. గతంలో ఇక్కడ పనిచేసిన చాలామంది ఐఏఎస్‌లు మాదిరి కాకుండా కొత్తగా వచ్చిన సబ్ కలెక్టర్ మాత్రం అన్ని డిపార్ట్మెంట్లను పరిశీలిస్తూ లోపాలను తెలియజేస్తూ తప్పు చేస్తే తిప్పలు తప్పవని పరిస్థితి తీసుకువచ్చారు. అతి కొద్ది కాలంలోనే రాజంపేటకు మంచి సబ్ కలెక్టర్ వచ్చారని పలువురు ప్రశంసిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏరి కోరి వైకోమ్ నదియాదేవి రాజంపేట సబ్ కలెక్టర్‌గా నియమించడంపై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఉచిత గుండె పరీక్ష శిబిరానికి విశేష స్పందన

– పట్టణ,పరిసర ప్రాంతాల నుండి తరలివచ్చిన ప్రజలు



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : మదనపల్లి పట్టణం సత్సంగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వాస్థ్య చారిటీ హాస్పిటల్ నందు బెంగళూరు వైదేహి హాస్పిటల్ డాక్టర్ దుర్గాప్రసాద్ రెడ్డి డాక్టర్ల బృందంచే ఉచితంగా గుండె పరీక్ష శిబిరం నిర్వహించడం జరిగింది. శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి సత్సంగ్ ఫౌండేషన్ అధ్యక్షులు విభూషణ్ అవార్డు గ్రహీత ముంతాజ్ అలీ, వైదేహి సీనియర్ హార్ట్ సర్జన్ డాక్టర్ దుర్గాప్రసాద్ రెడ్డి,స్వాస్థ్య హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ వెంకటరమణలు హాజరయ్యారు.ఈ ఉచిత గుండె పరీక్ష శిబిరానికి మదనపల్లి పట్టణం నుండే కాకుండా పరిసర ప్రాంతాల ప్రజల పెద్ద ఎత్తున హాజరై సద్వినియోగం చేసుకున్నారు.ఈ సందర్భంగా వైదేహి సీనియర్ హార్ట్ సర్జన్ డాక్టర్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ప్రతినెల రెండవ శనివారం ప్రజలకు అందుబాటులో ఉచిత గుండె పరీక్షలు చేస్తామని స్పష్టం చేశారు.ప్రతి ఒక్కరు ఈ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.అనంతరం డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ స్వాస్థ్య ఆస్పత్రిలో ప్రతిరోజు జనరల్ మెడిసిన్,ఎముకల,గర్భిణీ స్త్రీలు,దంత,ఫిజియోథెరపీ విభాగాలు 24 గంటలు పనిచేస్తున్నాయని తెలిపారు. స్వాస్థ్య ఆస్పత్రి నందు ఓపికార్టుకు డబ్బు చెల్లించిన అవసరం లేదని, హాస్పిటల్లో బెడ్ ఛార్జీలు పూర్తిగా ఉచితమని, ఫిజియోథెరపీ సేవలు కూడా ఉచితమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెంగళూరు వైదేహి హాస్పిటల్ డాక్టర్ల బృందం స్వాస్థ్య హాస్పిటల్ సిబ్బంది, మదనపల్లి మునిసిపల్ వైస్ చైర్మన్ నూర్ అజాం,స్థానిక నాయకులు ఫాజిల్ అక్బరి,రఫిక్ అహమ్మద్ పాల్గొనడం జరిగింది.

# అన్నదానం ఏర్పాటు చేసిన ఏటూరు

చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్: కడప నగర శివారులోని పాలకొండ్రాయ స్వామి దేవస్థానం ప్రాంగణంలో మొదటి శ్రావణ శనివారం సందర్భంగా బాలాజీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ధర్మ ప్రచార మండలి సభ్యులు ఏటూరి రామచంద్రారెడ్డి, ఏటూరు లక్ష్మీదేవమ్మ లు భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప నగర పరిసర ప్రాంతాల నుండి ఎంతోమంది భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు వస్తుంటారని వారికి త్రాగునీరు అన్నప్రసాదాలు ఏర్పాటు చేయడం తమకెంతో సంతృప్తినిస్తుందని వారన్నారు. ప్రతి ఏడాది శ్రావణ మాస శనివారాల్లో అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ ఏడాది కూడా నాలుగు శనివారాలు అన్నదానం ఏర్పాటు చేయడం జరుగుతుంద ని వారు తెలిపారు.అన్నదాన కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అన్న ప్రసాదాల స్వీకరించడం జరిగిందన్నారు. ఆలయానికి వచ్చే భక్తులందరికీ ప్రతి శనివారము అన్నప్రసాదాలు పంపిణీ చేయడం



జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది గోపాల్, రాజా, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# 50 వసంతాలు పూర్తిచేసుకున్న యుటిఎఫ్

యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు నల్లగట్ల నాగార్జున రెడ్డి



జమ్మలమడుగు మేజర్ న్యూస్ : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసే యూటీఎఫ్ ఆవిర్భావం జరిగి 50 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా జమ్మలమడుగు పట్టణంలోని యుటిఎస్ కార్యాలయంలో యుటిఎఫ్ పతాకావిష్కరణ నిర్వహించి నట్లు యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు నల్లగట్ల నాగార్జున రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని యుటిఎఫ్ కార్యాలయంలో జిల్లా గౌరవ అధ్యక్షులు నల్లగట్ల నాగార్జున రెడ్డి, జిల్లాకార్యదర్శి వి. మురళీకృష్ణ మాట్లాడుతూ 50 ఏళ్ల యుటిఎఫ్ ప్రస్థానంలో ఉపాధ్యాయులకి యుటిఎఫ్ ఎనలేని సేవ చేసిందని, ఉపాధ్యాయ పోరాటానికి పేటెంట్ హక్కుగా యుటిఎఫ్ ఉందని ఇంకా భవిష్యత్తులో యుటిఎఫ్ తిరుగులేని శక్తిగా నిలిపేందుకు 50 సంవత్సరాల ఉత్సవాలు నాంది పలకాలని పిలుపునిచ్చారు . ప్రస్తుత ప్రభుత్వము ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు 117జీవో రద్దు చేయాలని దీనితోపాటు ప్రస్తుతం నిర్వహిస్తున్న రేషనలైజేషన్ను నిలిపి వేయాలని మరియు తల్లికి వందనం కార్యక్రమం కేవలం ప్రభుత్వ పాఠశాలలకే వర్తింప జేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు రవిశంకర్ , ఓబులేసు, మహమ్మద్ రఫీ, మురళీమోహన్ రెడ్డి, మల్లికార్జున, శివ శంకర్ రెడ్డి , రామచంద్రారెడ్డి పాల్గొని విజయవంతం చేశారు.

# నల్ల బ్యాడ్జీలతో వైయస్సార్సీపి శ్రేణులు నిరసన

## రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగ పాలన-దౌర్జన్యాలతో రాష్ట్రం రావణకాష్టగా మారుతుంది

## వైయస్సార్సీపి శ్రేణులు అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం






పులివెందుల మేజర్ న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విజయవాడ నగర నడిబొడ్డున ఎంతో ప్రతిష్టాత్మకంగా అత్యంత సుందరంగా నిర్మించిన అంబేద్కర్ విగ్రహం యొక్క శిలా ఫలకం కొందరు టీడీపీ దుండగులు కలిసి ధ్వంసం చేసిన దుర్ఘటన కు నిరసనగా శనివారం పులివెందుల లోని స్థానిక మోర్ సూపర్ మార్కెట్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పాల అభిషేకం చేసి, నల్ల రిబ్బన్ ధరించి వైఎస్సార్సీపీ శ్రేణులు నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ శ్రేణులు మాట్లాడుతూ రాష్ట్రం లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి కూడా గౌరవించకుండ ధ్వంసం చేయడం రాష్ట్రం లో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తున్నది అనడానికి నిదర్శనం అని, రాజకీయ కక్షలు , దౌర్జన్యాలు తో రాష్ట్రం రావణకాష్టం గా మారుతోంది అని తెలియచేశారు. ఈ కార్యక్రమం లో మునిసిపల్ ఛైర్మెన్ వరప్రసాద్,మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ చిన్నప్ప,పట్టణ కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి,మునిసిపల్ వైస్ చైర్మన్ హాఫీజ్,రసూల్ జే సి యస్ ఇంఛార్జి లు పార్నపల్లి కిషోర్,చంద్రమౌళి, ఎస్సి సెల్ నాయకులు కోళ్ళ భాస్కర్,కృష్ణ మూర్తి, కౌన్సిలర్ లు బొగ్గిటి పురుషోత్తం,ఖాదర్,పద్మనాభ రెడ్డి,కొండయ్య,రాజేష్ నాయుడు,ఎస్టీ నాయకులు నాగరాజు,బలిజ సంఘం నాయకులు, గూడూరు ప్రసాద్, బ్యాటరీ ప్రసాద్ వైఎస్ఆర్సీపీ యూత్ జస్వంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.